
సమస్త ప్రక్షాళనం
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 143, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 21-06-2026 పేజీలు : 12 వెల : 2/-



# దేశంలో కోరలు చాస్తోన్న డ్రగ్స్..




- మత్తు పదార్థాలకు బానిసలుగా 37 కోట్ల మంది
- ఏటా 9 లక్షల మరణాలు డ్రగ్స్‌కు బానిసైన ఐదుగురు కుమారులను కోల్పోయిన పంజాబ్ మహిళ
- దేశంలో పెరిగిపోతున్న మత్తుపదార్థాల వినియోగం
- కట్టడి చేయకపోతే అన్ని రకాలుగా ఇబ్బందులేనంటున్న నిపుణులు



డ్రగ్స్ వ్యసనం దేశ యువతను నాశనం చేస్తోంది. కుర్రకారునే కాకుండా కొంత మంది పెద్దలు కూడా ఈ మత్తుపదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చేతులారా ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఈ డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఆర్థికంగా గుల్లవుతున్నాయి. చాలా మంది తల్లిదండ్రులు తమ బిడ్డలను కోల్పోతున్నారు. అందుకే మాదకద్రవ్యాల దుర్వినియోగంపై భారత్ పోరాటం ఇకపై కొన్ని సరిహద్దు రాష్ట్రాలకో, కొన్ని ప్రదేశాలకో పరిమితం కాదు. దేశంలోని పంజాబ్ వంటి పలు రాష్ట్రాల్లో డ్రగ్స్ సంస్కృతి కోరలు చాస్తోంది. దేశంలో వివిధ రూపాల్లో మత్తపదార్థాలను 37కోట్ల మంది వినియోగిస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి. మాదద్రవ్యాల వల్ల ఏటా 9లక్షల మరణాలు సంభవిస్తున్న పరిస్థితి నెలకొంది. డ్రగ్స్ ముప్పు లక్షలాది మంది భారతీయ యువకులను, వారి కుటుంబాలను ప్రభావితం చేసే మహమ్మారిగా పరిణమించింది. ఈ క్రమంలో ఈటీవీ భారత్ 'భారత్ ఎగెనెస్ట్ డ్రగ్స్' అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. దీని ద్వారా దేశంలోకి డ్రగ్స్ ప్రవేశించే మార్గాలు, మాదకద్రవ్యాలు వల్ల కలిగే ఆర్థిక, సామాజిక నష్టాలు, డ్రగ్స్‌ను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన నిర్ణయాల గురించి క్షేత్రస్థాయి నివేదికను అందిస్తోంది.

2

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది: మోదీ



- ఒడిశాలో రూ.47,600 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం
- కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ నిర్లక్ష్యానికి గురైందని ప్రధాని విమర్శ
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ

కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని, అయితే ప్రస్తుతం అదే ప్రాంతం దేశ ప్రగతి, అభివృద్ధికి ప్రధాన ద్వారంగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మయూర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పుర్‌లో నిర్వహించిన 'వికాస్ రా ధారా ఒడిశా సారా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు సంబంధించిన సుమారు రూ.47,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని

మిగతా 2లో

## ఇదే అసలైన శివసేన: అమిత్ షా



- శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు లేవన్న అమిత్ షా
- ఏక్ నాథ్ షిండేదే అసలైన శివసేన అని వ్యాఖ్య
- శివసేన పూర్తిగా షిండే నేతృత్వంలో నడుస్తోందన్న కేంద్ర హోంమంత్రి

మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన (యూబీటీ) శిబిరంలో అంతర్గత తిరుగుబాటు భయాలు నివురు గప్పిన నిప్పులా నడుస్తున్న తరుణంలో... కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు, విభజనలు లేవని.. ఏక్ నాథ్ షిండే నడిపిస్తున్నదే అసలైన, ఏకైక శివసేన అని ఆయన స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ... "గతంలో రాజకీయ సమీకరణాలు చూసి మనం ఏక్ నాథ్ షిండే వర్గాన్ని 'శివసేన షిండే గ్రూప్' అని ప్రత్యేకంగా పిలవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు మహారాష్ట్రలో అలాంటి గ్రూపుల ముచ్చటే లేదు. రాష్ట్రంలో

మిగతా 2లో



2లో

## నిర్మాణంలో ఉన్నగోడ కూలి ఆరుగురు భక్తులు దుర్మరణం- పదుల సంఖ్యలో శిథిలాల కింద చిక్కుకున్న జనం!

- పరభణి జిల్లాలోని ప్రసిద్ధ యశవాడి దేవస్థానంలో ఘటన
- ఒక్కసారిగా కూలిపోయిన హనుమాన్ మందిర్ సభా మండపం పైకప్పు
- శిథిలాల కింద చిక్కుకున్న సుమారు 25 మందిని బయటకు తీసిన పోలీసులు

## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్

- నాగ్‌పూర్ విద్యార్థికి అబుదాబి పరీక్ష కేంద్రం కేటాయింపుపై కేంద్రంపై రాహుల్ విమర్శలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందంటూ వ్యాఖ్యలు



2లో



## 16 రకాల ఔషధాలపై నిషేధం- ప్రజారోగ్యం దృష్ట్యా కేంద్రం కీలక నిర్ణయం

- 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల తయారీ, అమ్మకాలు, పంపిణీపై బ్యాన్
- ప్రజారోగ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడి
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక నిర్ణయం

2లో

## నిరాహార దీక్ష చేస్తా: కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్

- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని గనిని సందర్శించిన కవిత
- మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1200 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- ఉద్యోగాలు ఇవ్వకపోతే జూలై 20 నుంచి నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరిక



2లో

## బండి భగీరథ్‌కు బెయిల్ - చర్లపల్లి జైలు నుంచి విడుదల



2లో

- బండి భగీరథ్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన మల్కాజ్‌గిరి కోర్టు
- వారం రోజుల పాటు బెయిల్
- పోక్సో కేసులో భగీరథ్‌ను మే 16న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

## గల్ఫ్‌కు బదులు అమెరికా.. ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు.. భారీ నష్టాల్లో చమురు సంస్థలు



2లో

- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్‌పీజీ దిగుమతులు
- అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్‌పీజీ వాడకం
- గృహ వినియోగదారులకు స్వల్ప ఊరట వాణిజ్య సిలిండర్లపై పెరిగిన భారం
- ప్రభుత్వ చమురు సంస్థలకు మూడు నెలల్లో రూ. 22,000 కోట్ల నష్టాలు

## మన సంస్కృతి వల్లే భారత్‌కు విశ్వగురు స్థానం: సీఎం చంద్రబాబు



2లో

- భారత సంస్కృతి, విలువలే దేశానికి విశ్వగురు స్థానాన్ని అందించాయని వ్యాఖ్య
- టెక్నాలజీకి యోగా వంటివి జోడించి, ఏపీని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ప్రకృతి వ్యవసాయం, సంజీవని ప్రాజెక్టులతో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ
- అమరావతిని కాలుష్య రహిత, నివాస యోగ్య నగరంగా నిర్మిస్తామని పునరుద్ఘాటన

# దేశంలో కోరలు చాస్తోన్న డ్రగ్స్

**డ్రగ్స్ కారణంగా ఐదుగురు బిడ్డలను కోల్పోయిన తల్లి**

ఈ ఏడాది ఏప్రిల్‌లో పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన ఒక మహిళ నిస్సహాయ స్థితిలో పోలీసులకు ఫోన్ చేసింది. ఆమె కన్నీళ్లతో ఇలా చెప్పింది. "నేను ఇప్పటికే మాదకద్రవ్యాల వల్ల నలుగురు కొడుకులను పోగొట్టుకున్నాను. నా ఐదో కొడుకు కూడా అదే కారణంతో మంచాన పడి మరణం అంచున ఉన్నాడు. డ్రగ్స్ మా పరిసర ప్రాంతాన్ని నాశనం చేసింది. కొందరు తల్లులు ఒక కొడుకును కోల్పోతే, మరికొందరు ఇద్దరిని కోల్పోయారు. నేను ఇప్పటికే ఈ డ్రగ్స్ కారణంగా నలుగురిని కోల్పోయాను. దయచేసి మాదకద్రవ్యాల వ్యాపారులను పట్టుకోండి" అని ఆ తల్లి తీవ్ర ఆవేదనతో పోలీసులకు విజ్ఞప్తి చేసింది. అయితే ఈ ఫోన్ చేసిన రెండు రోజుల తర్వాత ఆమె ఐదో కుమారుడు కూడా చనిపోయాడు. ఈ ఘటన పంజాబ్‌లో డ్రగ్స్ వినియోగం పరిస్థితిని తెలియజేస్తోంది.

**పంజాబ్‌లో తీవ్ర స్థాయిలో డ్రగ్స్ కల్చర్**

జాతీయ నేర రికార్డుల బ్యూరో ప్రకారం, 2024లో పంజాబ్‌లో మాదకద్రవ్యాలను అధిక మోతాదులో వాడడం వల్ల 106 మంది మరణించారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒక ప్రాణం పోయింది. కానీ ఈ మరణాల వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుంది. పంజాబ్‌లో డ్రగ్స్ మహమ్మారి విస్తరిస్తోంది. అక్కడి యువతను కబళించేస్తోంది. దీంతో ఈ వ్యసనానికి బానిసైన యువత ప్రాణాలు కోల్పోతున్నారు.

**మత్తుపదార్థాలను సేవిస్తున్న 3.7 కోట్లు మంది**

దేశ జనాభా ప్రస్తుతం సుమారు 147 కోట్లు. దేశంలో డ్రగ్స్ వినియోగ పరిధి, తీరుపై సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ సర్వే ప్రకారం 3.7 కోట్ల మందికి పైగా ప్రజలు ఏదో ఒక రకమైన మత్తు పదార్థాన్ని సేవిస్తున్నారు. 10- 75 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 1.6 కోట్ల మంది మద్యాన్ని సేవిస్తున్నారు. సుమారు 3.1 కోట్ల మంది గంజాయిని వాడుతున్నారు. రెండు శాతానికి పైగా మంది ఓపియాయిడ్లను (హెరాయిన్ వంటివి) వాడుతున్నారు. 8.5 లక్షల మంది ఇంజెక్షన్ ద్వారా మాదకద్రవ్యాలను తీసుకుంటున్నారని సర్వేలో తేలింది.

**యావత్ దేశాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ సమస్య**

అయితే ఈ డ్రగ్స్ సమస్య కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ప్రపంచదేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు, నేరాల కార్యాలయం ప్రకారం, 2023లో 15-64 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 31.6 కోట్ల మంది ప్రజలు మద్యం, పొగాకు కాకుండా ఇతర మాదకద్రవ్యాలను సేవించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విస్తృతంగా ఉపయోగించే మత్తు పదార్థంగా గంజాయి నిలిచింది. దాని తర్వాత ఓపియాయిడ్లు, యాంఫెటమైన్లు, కొకైన్, వీణహీనా ఉన్నాయి. మాదకద్రవ్యాల ముఠాలు అధునాతన, కృత్రిమ పదార్థాలను ప్రమాదకర రీతిలో వ్యాప్తి చేస్తూ వాటి లభ్యతను పెంచుతున్నందున, ఈ ముప్పును అరికట్టడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఒకే తాటిపై పనిచేయాల్సి ఉంది.

**ఆల్కహాల్ తాగి ఏటా 26లక్షల మంది మరణం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనా) అంచనా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కేవలం మద్యం తాగడం వల్ల 26 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వివిధ ఆరోగ్య అధ్యయనాల ప్రకారం, భారత్‌లో ధూమపానం, మద్యం, మాదకద్రవ్యాలకు బానిసై ఏటా 9 లక్షల మందికి పైగా మరణిస్తున్నారు. 2024 నాటి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, భారత్‌లో మద్యం సంబంధిత మరణాల రేటు ప్రతి లక్ష జనాభాకు 38.5గా ఉంది. పురుషుల విషయానికొస్తే ఈ సంఖ్య లక్ష జనాభాకు 63గా ఉంది. ఇది చైనాలోని 29.6తో పోలిస్తే చాలా ఎక్కువ. మహిళల్లో ఈ సంఖ్య 13.5గా ఉంది. మరోవైపు, అధిక మోతాదులో మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల సంభవించే మరణాలు కూడా పెరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో గణాంకాల ప్రకారం, 2024లో భారతదేశంలో మాదకద్రవ్యాల అధిక వినియోగం వల్ల 978 మంది మరణించారు. అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 654గా ఉండేది.

**దేశ జీడీపీకి నష్టం**

ఇప్పుడు డ్రగ్స్ వ్యసనానికి సంబంధించి అందరి దృష్టికి రాని మరో కోణం గురించి మాట్లాడుదాం. మత్తుపదార్థాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తాయి. పలు అధ్యయనాల ప్రకారం, మద్యం సంబంధిత అనారోగ్యాలు, ప్రమాదాలు, అకాల మరణాల వల్ల భారత్ ఏటా తన స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో దాదాపు 1.45 శాతం నష్టపోతోంది. పొగాకు సంబంధిత వ్యాధుల వల్ల మరో శాతం నష్టం వాటిల్లుతోంది. హెరాయిన్, గంజాయి, సింథటిక్ డ్రగ్స్ వల్ల కలిగే ఆర్థిక భారాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం వార్షిక నష్టం రూ.1.5 లక్షల కోట్లకు పైగా ఉంటుంది. సామాజిక, ఆరోగ్య సంరక్షణ ఖర్చులను కూడా కలిపితే, ఈ భారం జీడీపీలో 2.5 శాతాన్ని మించిపోతుంది. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా పయనిస్తున్న దేశానికి, ఇది ఒక కనిపించని ఆర్థిక నష్టం. అలాగే ఒక పెద్ద సవాల్ కూడా.

**డ్రగ్స్ కోసం రోజుకు రూ.2వేలు ఖర్చు**

పంజాబ్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్' నిర్వహించిన ఒక అధ్యయనంలో సగటు మాదకద్రవ్య వినియోగదారుడు రోజుకు దాదాపు రూ.2,000 వరకు డ్రగ్స్ కొనుగోలుకు ఖర్చు చేస్తున్నట్లు తేలింది. జమ్మూకశ్మీర్‌లో 2022లో జరిగిన ఒక సర్వేలో హెరాయిన్ వినియోగదారులు నెలకు దాదాపు రూ.88,000 ఖర్చు చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ డ్రగ్స్ వ్యసనం కారణంగా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. దీంతో చాలా మంది నగలు అమ్ముకుంటున్నారు. ఇంకొంత మంది భూమిని తాకట్టు పెట్టడం, అమ్మడం వంటివి చేస్తున్నారు.

**ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టినా!**

డ్రగ్స్‌కు అలవాటు పడడం సులువే. కానీ ఆ వ్యసనం నుంచి బయటపడటం మాత్రం అంత ఆషామాషీ కాదు. దేశంలో డ్రగ్స్ విముక్తి చికిత్సకు సగటున సుమారు రూ.70,000 ఖర్చవుతుంది. అయితే కేసులను బట్టి ఈ ఖర్చులు మారవచ్చు. పునరావాస కేంద్రాలు నెలకు రూ.25,000- రూ.1.5 లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. దేశ ఆరోగ్య సంరక్షణ వ్యయంలో ఐదు శాతానికి పైగా పొగాకు సంబంధిత అనారోగ్యాలకే కేటాయిస్తున్నారు. ఇది ప్రజారోగ్య మౌలిక సదుపాయాలపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తోంది. మత్తుపదార్థాలకు బానిసయ్యేవారిని బయటకు తీసుకొచ్చేందుకు కేంద్రం 2020 ఆగస్టులో 272 జిల్లాల్లో 'నషా ముక్త్ భారత్ అభియాన్'ను ప్రారంభించింది. ఆ తర్వాత ఈ ప్రచారాన్ని దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తూ నిర్ణయం తీసుకుంది. 10,000 మందికి పైగా మాస్టర్ వాలంటీర్లను సమీకరించగా, ఈ కార్యక్రమం దాదాపు ఐదు కోట్ల మంది యువత, మూడు కోట్ల మంది మహిళలతో సహా 14.79 కోట్ల మందికి పైగా ప్రజలకు చేరింది. ఇన్ని చర్యలు తీసుకున్నా డ్రగ్స్ కట్టడికి విశ్వసనీయమైన డేటా లేకపోవడమే ప్రధాన అడ్డంకిగా మారిందని నిపుణులు భావిస్తున్నారు.

మాదకద్రవ్యాలకు అడ్డాగా పంజాబ్ మారిపోయింది. అక్కడి చాలా మంది యువత ఈ మత్తుపదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తమ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. అలాగే తల్లిదండ్రులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. అందుకే 2017 పంజాబ్ శాసనసభ ఎన్నికలకు ముందు దర్శకుడు అభిషేక్ చౌబే 'ఉడ్తా పంజాబ్' అనే హిందీ సినిమాను విడుదల చేశారు. శాసనసభ ఎన్నికల ముందు మాదకద్రవ్యాల వినియోగంలో పంజాబ్‌ను తప్పుడుగా చూపించారని, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీశారని దర్శకుడిపై పంజాబ్‌లోని రాజకీయ నాయకులు మండిపడ్డారు. ఆయనపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

కానీ వాస్తవం వేరే. డ్రగ్స్ మహమ్మారి పంజాబ్‌లోని అధిక సంఖ్యలో యువతను తన గుప్పిట్లోకి తీసుకుంది. అందుకు ఉదాహరణకు కపుర్తాలాలోని ఓ ఫ్యామిలీ. ఈ డ్రగ్స్ కారణంగా ఏకంగా ఓ తల్లి తన ఐదుగురు బిడ్డలను కోల్పోయింది. కడుపులో పుట్టిన అందరూ మత్తుపదార్థాలకు బానిసై కళ్లెదుటే చనిపోవడంతో తీవ్రంగా ఆందోళన చెందింది. డ్రగ్స్‌ను అరికట్టమని పోలీసులను వేడుకుంది. ఇలా మత్తుపదార్థాల వల్ల మానసిక క్షోభను అనుభవించిన మాతృమూర్తులు పంజాబ్‌లోనే కాదు యావత్ దేశంలోనూ ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది: మోదీ

ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ప్రధాని మోదీ, తూర్పు భారత అభివృద్ధినే దేశ అభివృద్ధికి పునాదిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే పూర్వోదయ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన తూర్పు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను అవకాశాలుగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్రమలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు.

**రాష్ట్రపతికి శుభాకాంక్షలు...** ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రధాని. ఒడిశా కుమార్తెగా ప్రారంభమైన ఆమె ప్రయాణం దేశ అత్యున్నత పదవికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రపతి వ్యక్తిత్వం, సేవా భావం, అంకిత భావం మయూర్‌భంజ్ మాత్రమే కాకుండా మొత్తం ఒడిశా గుర్తింపును మరింత బలోపేతం చేశాయని చెప్పారు. 'ఈ రోజు రాష్ట్రపతి జన్మదినం కావడం విశేషం. ఆమె స్వగ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతితో కలిసి పహాడ్‌పుర్ గ్రామాన్ని కూడా సందర్శించాను' అని మోదీ తెలిపారు.

**పహాడ్‌పుర్‌కు సోలార్ విలేజ్ గుర్తింపు..** పహాడ్‌పుర్ గ్రామాన్ని త్వరితగతిన సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తామని ప్రధాని ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. కోణార్క్ సూర్యదేవాలయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పహాడ్‌పూర్ కూడా భవిష్యత్తులో సోలార్ విలేజ్‌గా ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గిరిజన యువతకు అవకాశాలు..** గిరిజన సమాజ అభ్యున్నతి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశమని ప్రధాని స్పష్టం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విద్యాసంస్థలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

**మయూర్‌భంజ్‌తో ప్రత్యేక అనుబంధం..** మయూర్‌భంజ్ ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ప్రధాని అన్నారు. ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలే తనను పదేపదే ఈ ప్రాంతానికి రప్పిస్తున్నాయని చెప్పారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

**పండుగల సందడిలో అభివృద్ధి వేడుక..** ప్రస్తుతం ఒడిశా పండుగల సంబరాల్లో మునిగిపోయిందని పేర్కొన్నారు. ఇటీవలగణ్ పర్బా ఉత్సవాలు ఘనంగా జరిగాయని, ఇప్పుడు జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. మయూర్‌భంజ్‌లో జరిగే బారిపద రథయాత్రపై కూడా ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ పండుగల వాతావరణంలోనే అభివృద్ధి, ప్రజాస్వామ్య ఉత్సవం కూడా కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

**రాష్ట్రపతి-ప్రధాని ప్రత్యేక పూజలు..** కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గిరిజనుల పవిత్ర ఆరాధనా స్థలాలైన సంతాలి జాహిరా, హో జాహిరా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఒడిశాలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, శక్తి రంగాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. తూర్పు భారత అభివృద్ధే దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ఒడిశా ఆ మార్పుకు కేంద్రబిందువుగా మారుతోందని అన్నారు.

## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు'- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి పొరపాటున అబుదాబిలోని పరీక్ష కేంద్రం కేటాయించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం జూదం ఆడటం మానుకోవాలి అంటూ ఆయన మండిపడ్డారు. ఈ ఘటన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్న రాహుల్, విద్యా వ్యవస్థ మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'నాగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి నెలరోజులుగా నీట్ రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్నాడు. పరీక్షకు ఒక్కరోజు ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్ష కేంద్రం అబుదాబి ఉంది. ఆ విద్యార్థికి పాస్‌పోర్ట్ లేదు. కుటుంబానికి విదేశాలకు పంపే ఆర్థిక స్థోమత లేదు. అంత తక్కువసమయంలో ప్రయాణ ఏర్పాట్లు కూడా అసాధ్యం. దీంతో అతడు రాత్రంతా ఏడుస్తూ గడిపాడు. పరీక్ష రాయనని కూడా చెప్పాడు. ఆ పరిస్థితిలో అభ్యర్థి ఎంత మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నాడో ఊహించగలమా?" అని రాహుల్ ప్రశ్నించారు.

**'అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదు'**

ఒక విద్యార్థి తన సొంత నగరంలో కూడా పరీక్ష కేంద్రం పొందలేని పరిస్థితి ఎలా వచ్చిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ విద్యార్థి కూడా పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పరిస్థితిని ఎదుర్కోకూడదని అన్నారు. కానీ వాస్తవానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందని ఆయన విమర్శించారు. ఒక విద్యార్థికి స్వస్థలంలో కేంద్రం కేటాయించలేని వ్యవస్థ, విదేశీ కేంద్రాన్ని కేటాయించే స్థాయికి చేరితే అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల రాజస్థాన్‌లోని కోటాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో కూడా చెప్పానని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్నది విద్యా వ్యవస్థ కాదని, ఒక తరం యువత డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను దోచుకునే వ్యవస్థగా మారిందని ఆరోపించారు. నాగ్‌పుర్‌కు చెందిన అభ్యర్థికి పరీక్ష కేంద్రం అబుదాబిని కేటాయించింది. దీనిపై ఆ అభ్యర్థి ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సదరు అభ్యర్థికి నాగ్‌పుర్‌లోనే ఓ పరీక్షా కేంద్రాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది.

**దేశవ్యాప్తంగా పరీక్ష కేంద్రాల్లో మాక్ డ్రిల్**

మరోవైపు నీట్ రీ-ఎగ్జామ్ సందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సన్నద్ధతను పరిశీలించడంతోపాటు వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రి 8 గంటల వరకు ఈ మాక్ డ్రీల్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 2.5 లక్షలకు పైగా భద్రతా సిబ్బందిని 5,000కు పైగా పరీక్ష కేంద్రాల వద్ద మోహరించారు. ఇదిలా ఉండగా ఎన్‌టీ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నీట్-యూజీ 2026 రీ- ఎగ్జామ్ ఆదివారం దేశ వ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగనుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఈ పరీక్ష సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రతతోపాటు పరిపాలనాపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## 16 రకాల ఔషధాలపై నిషేధం- ప్రజారోగ్యం దృష్టా కేంద్రం కీలక నిర్ణయం

16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల తయారీ, అమ్మకాలు, పంపిణీని కేంద్రం నిషేధించింది. ఈ ఔషధాలకు శాస్త్రీయపరమైన ఆధారాల్లేవని నిరూపితమైనట్టు పేర్కొంది. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం, ఔషధాల హేతుబద్ధమైన వినియోగాన్ని ప్రోత్సహించడం, శాస్త్రీయంగా ధ్రువీకరించిన ఔషధాలు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటం కోసమే ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక నిర్ణయం**

ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలు అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఫార్మాస్యూటికల్ పదార్థాలను ఒకే మోతాదులో కలిపి తయారుచేసేవి. ఈ తరహా ఔషధాల వినియోగం, తయారీపై సుప్రీంకోర్టు ఇటీవలే కీలక ఆదేశాలిచ్చింది. దీంతో వివిధ ఔషధాల కలయికలను పరిశీలించి వాటిలో అహేతుకమైనవి, చికిత్సాపరంగా హాని కలిగించే అవకాశం ఉన్నవాటిని గుర్తించడానికి 'డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు' ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.

**16 రకాల ఔషధాలపై నిషేధానికి సిఫార్సు**

ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల పనితీరుపై డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డుకు చెందిన నిపుణుల కమిటీ సమీక్ష జరిపింది. ఆ తర్వాత చికిత్స మెరుగుదలకు ఎలాంటి ప్రయోజనం లేని 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధం విధించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. ఈ మేరకు యాంటిబయాటిక్స్, టాపికల్, కాస్మోటిక్స్‌కు చెందిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్లను కేంద్రం బ్యాన్ విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

**కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఏముందంటే?**

"16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల తయారీ, అమ్మకం, సరఫరా, పంపిణీపై దేశవ్యాప్తంగా తక్షణమే నిషేధం అమల్లోకి వస్తుంది. ఈ కాంబినేషన్ డ్రగ్స్ వల్ల రోగం నయం అవుతుందనడానికి ఎలాంటి శాస్త్రీయపరమైన ఆధారాల్లేవు. నిషేధించిన ఔషధాల్లో కొన్ని చర్మ సంబంధిత మందులు, పెయిన్ కిల్లర్స్, కండరాల నొప్పుల మందులు (యాంటిస్పాస్మోడిక్), యాంటీబయాటిక్స్ ఉన్నాయి" అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు**

1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940 లోని సెక్షన్ 26ఏ ప్రకారం ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధం విధించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఔషధాల హేతుబద్ధమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి, రోగి భద్రతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఈ చర్య ఒక భాగమని వెల్లడించింది. వివరణాత్మక శాస్త్రీయ సమీక్షల తర్వాత గత కొన్నేళ్లుగా అనేక రకాల అహేతుకమైన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధించినట్లు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్లు, నియంత్రణ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఔషధాల తయారీదారులు, దిగుమతిదారులు, పంపిణీదారులు, ఇతర భాగస్వాములకు కూడా చట్టానికి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

**కేంద్రం నిషేధం విధించిన ఎఫ్‌డీసీ ఔషధాలు ఇవే!**

అసిటైల్ సాలిసిలిక్ యాసిడ్ విత్ ఎథోహెప్టాజైన్, డిసైక్లోమైన్, పారాసిటమాల్, క్లిడినియం బ్రోమైడ్ వంటి ఔషధాల కలయికపై కేంద్రం నిషేధం విధించింది. అలాగే గ్లిక్లాజైడ్ విత్ క్రోమియం పికోలినేట్, పారాసిటమాల్ కాంబినేషన్‌తో లిగ్నోకైన్ వంటివి ఉన్నాయి. అమోక్సిసిలిన్ విత్ సెర్రాటియోపెప్టిడేస్, సెర్రాటియోపెప్టిడేస్, లాక్టోబాసిల్లస్ స్పోరోజెనస్, సెఫురోక్సిమ్ విత్ సెర్రాటియోపెప్టిడేస్ వంటి అత్యధికంగా వాడే యాంటీబయాటిక్ కాంబినేషన్లపై కూడా నిషేధం పడింది.

విటమిన్-ఈ, జోజోబా ఆయిల్, ఆరెంజ్ ఆయిల్, వీట్ జెర్మ్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్ వంటివి కలిపి తయారుచేసే పలు డెర్మటోలాజికల్ లోషన్లపై కూడా కేంద్రం నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అల్లంటోయిన్, డీ-పాంథెనాల్ వంటి పదార్థాల కలయికతో కూడిన అనేక చర్మవ్యాధి, చర్మ సంరక్షణ ఫార్ములేషన్లు కూడా నిషేధం ఎదుర్కొన్న జాబితాలో ఉన్నాయి.

## ఇదే అసలైన శివసేన: అమిత్ షా

ఉన్నది ఒకే ఒక్క ఒరిజినల్ శివసేన. అది పూర్తిగా షిండే నేతృత్వంలోనే నడుస్తోంది" అని అన్నారు. సభకు ముందు అమిత్ షా కొల్హాపూర్‌లోని అత్యంత పవిత్రమైన మాతా అంబాబాయి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మహారాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఆలయ ఆధునికీకరణ, ప్రత్యేక కారిడార్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'అభివృద్ధి, వారసత్వం' అనే నినాదంతోనే దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం సాధ్యమవుతోందని అమిత్ షా చెప్పారు. ఇందులో భాగంగానే మహారాష్ట్రలోని అన్ని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలను ప్రభుత్వం అత్యంత వైభవంగా పునరుద్ధరిస్తోందని వెల్లడించారు.

## నిర్మాణంలో ఉన్నగోడ కూలి ఆరుగురు భక్తులు దుర్మరణం- పదుల సంఖ్యలో శిథిలాల కింద చిక్కుకున్న జనం!

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. పరభణి జిల్లాలో యశవాడి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ హనుమాన్ మందిర్ సభా మండపం పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకున్న సుమారు 25 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు.

**పోలీసుల కథనం ప్రకారం..** మహారాష్ట్ర పరభణి జిల్లాలోని యశవాడి గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆర్తనాదాలు మిన్నంటాయి. స్థానిక హనుమాన్ మందిరం ముందు నూతనంగా నిర్మిస్తున్న భారీ సభా మండపం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు శిథిలాల నుంచి ఆరుగురి మృతదేహాలను అధికారులు వెలికితీశారు. శనివారం కావడంతో హనుమాన్ మందిరంలో ప్రత్యేక కీర్తనలు, అనంతరం మహాప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారని, వీరంతా సభా మండపంలో కూర్చుని ఉన్న సమయంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు . ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. మరోవైపు, జిల్లా పరిపాలనా విభాగం, విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి జేసీబీ యంత్రాల సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో 25 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. శిథిలాల కింద ఇంకా ఎంతమంది చిక్కుకున్నారనే కోణంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నిర్మాణ లోపం వల్లే ఈ పైకప్పు కూలిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## నిరాహార దీక్ష చేస్తా: కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్

సింగరేణి 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే-5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న దాదాపు 1200 మంది వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక నెల రోజులు టైమ్ ఇస్తున్నామని, ఆలోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే జులై 20 నుంచి తాను నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరించారు. సింగరేణిలో ఏ చిన్న పని జరగాలన్నా నేరుగా డిప్యూటీ సీఎం ఆఫీస్ నుంచే లంచాలు అడుగుతున్నారంటూ కవిత సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పాలనలో లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడికి తీవ్ర గాయాలవడానికి యాజమాన్యం వాడుతున్న నాసిరకం డిటోనేటర్లే కారణమన్నారు. గనుల లోపల పని చేసే కార్మికులకు కనీసం స్వచ్ఛమైన గాలి, మంచి నీరు కూడా ఇవ్వకుండా అధికారులు కక్కుర్తి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బండి భగీరథ్‌కు బెయిల్ - చర్లపల్లి జైలు నుంచి విడుదల

పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరైంది. మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు ఆయనకు వారం రోజులపాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. దీంతో చర్లపల్లి జైలు నుంచి అధికారులు ఆయన్ని విడుదల చేశారు. బాలిక ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు బగీరథ్‌ను మే 16న అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సుమారు నెల రోజుల పాటు భగీరథ్ చర్లపల్లి జైలులో ఉన్నారు. ప్రస్తుతం బెయిల్ మంజూరు కావడంతో పోలీసులు ఆయనను జైలు నుంచి విడుదల చేశారు.

**అసలేం జరిగింది :** బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉంది. 2025 జూన్‌లో కామన్ ఫ్రెండ్స్ ద్వారా తనకు బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని, అక్టోబర్, డిసెంబర్ 2025 మధ్య కాలంలో భగీరథ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మద్యం సేవించాలని ఒత్తిడి చేశాడని బాధిత మైనర్ బాలిక ఆరోపించింది. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)తో పాటు, తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణల కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని కఠినమైన సెక్షన్లను పోలీసులు ఈ కేసులో చేర్చారు.

**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ :** మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు బాధితురాలితో పాటు ఆమె తల్లి వాంగ్మూలాలను నమోదు చేశారు. అనంతరం పోలీసులు మరికొన్ని సెక్షన్లు యాడ్ చేశారు. అనంతరం మే 16న నాటకీయ పరిణామాల మధ్య బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో భగీరథ్ అప్పటి నుంచి చర్లపల్లి జైలులో ఉన్నారు. తాజాగా కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బయటకు వచ్చాడు.

**వారిపై కేసులు నమోదు :** మరోవైపు ఈ కేసుకు సంబంధించి పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు భగీరథ్‌కు మద్దతుగా, కేసును తప్పుదోవ పట్టించేలా వీడియోలు, ఫొటోలు వైరల్ చేశారనే ఆరోపణలపై పేట్ బషీరాబాద్ పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ - చర్లపల్లి జైలుకు తరలింపు

## మన సంస్కృతి వల్లే భారత్‌కు విశ్వగురు స్థానం: సీఎం చంద్రబాబు

మన మహోన్నత సంస్కృతి, విలువల వల్లే భారతదేశం ప్రపంచానికి విశ్వగురువుగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ వారసత్వాన్ని కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద యోగా గురు బాబా రాందేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. యోగాంధ్ర లోగోతో ఉన్న చొక్కా ధరించి, రాందేవ్ ప్రదర్శించిన పలు యోగాసనాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాందేవ్ బాబా.. చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం వంటి కఠినమైన ఆసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, "బాబా రాందేవ్‌తో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. ఆయన యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. టెక్నాలజీ వ్యసనంగా మారకుండా ఉండాలంటే, దానికి యోగా, ఆధ్యాత్మికత వంటివి జోడించాలి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానమవుతాయి," అని అన్నారు. యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు రాందేవ్‌కు దేశ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## గల్ఫ్‌కు బదులు అమెరికా.. ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు.. భారీ నష్టాల్లో చమురు సంస్థలు

పశ్చిమాసియాలో ఇటీవల చెలరేగిన సంక్షోభం, భారతదేశ ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) దిగుమతి స్వరూపాన్నే మార్చేసింది. సంప్రదాయంగా గల్ఫ్ దేశాలపైనే 90 శాతం ఆధారపడిన భారత్, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. ఈ వ్యూహాత్మక మార్పు సరఫరా భద్రతకు హామీ ఇచ్చినప్పటికీ, దేశీయంగా వినియోగం తగ్గడంతో పాటు ప్రభుత్వ రంగ చమురు సంస్థలపై భారీ ఆర్థిక భారం పడిందని క్రిసిల్ నివేదిక వెల్లడించింది. సంక్షోభం కారణంగా ఫిబ్రవరిలో కేవలం 8 శాతంగా ఉన్న అమెరికా నుంచి దిగుమతుల వాటా, ఏప్రిల్ నాటికి భారతదేశ మొత్తం ఎల్‌పీజీ దిగుమతుల్లో మూడో వంతుకు (దాదాపు 33శాతం) చేరింది. 2025 చివర్లో భారత్, అమెరికా మధ్య కుదిరిన 2.2 మిలియన్ టన్నుల వార్షిక సరఫరా ఒప్పందం ఇందుకు దోహదపడింది. ఈ ఒప్పందం మన దేశ వార్షిక దిగుమతి అవసరాల్లో 10 శాతాన్ని తీరుస్తుంది. చాలా కాలం తర్వాత ఇరాన్ నుంచి కూడా దిగుమతులు మొదలయ్యాయి. ఏప్రిల్‌లో ఇరాన్ వాటా 6 శాతంగా నమోదైంది. వీటితో పాటు అర్జెంటీనా, చిలీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి కూడా భారత్ ఎల్‌పీజీ కార్గోలను కొనుగోలు చేసింది. దిగుమతుల వైవిధ్యంతో సరఫరా భద్రత లభించినప్పటికీ, దీనికి దేశం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సుదూర ప్రాంతాల నుంచి దిగుమతుల కారణంగా రవాణా ఖర్చులు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో దేశీయంగా వినియోగంపై తీవ్ర ప్రభావం పడింది. ఫిబ్రవరిలో 3.2 మిలియన్ టన్నులుగా ఉన్న ఎల్‌పీజీ వినియోగం, ఏప్రిల్‌కు 2.47 మిలియన్ టన్నులకు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే మార్చి, ఏప్రిల్ నెలల్లో వినియోగం 13 శాతం చొప్పున తగ్గగా, మే నెలలో ఏకంగా 20శాతం క్షీణించింది.

# తోర్నల్ భూ భారతి - భూ రీ సర్వే





## గ్రామ సభ , అవగాహన సదస్సు విజయవంతం

## భూ రీ సర్వే తోర్నల్ గ్రామ ప్రజల అదృష్టం




సమస్త ప్రక్షాళనం :మనూర్,నారాయణ ఖేడ్ నియోజకవర్గం మనుర్ మండల పరిధిలోని తోర్నల్ గ్రామ రైతు వేదికలో సర్పంచ్ పి సంగమేశ్వర్ పాటిల్ అధ్వర్యంలో భూ భారతి భూ రీ సర్వే, గ్రామ సభ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది .భూ రీ సర్వే సదస్సుకు హాజరైన మనూర్ మండల తహశీల్దార్ విష్ణుసాగర్, గ్రామ సర్పంచ్ పి సంగమేశ్వర్ పాటిల్ గారు ప్రసంగిస్తూ వంద ఏళ్లకు ఒకసారి వచ్చే భూ భారతి భూ రీ సర్వే కు తోర్నల్ గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజల అదృష్టంని అన్నారు. నక్షా బాట లేని వి మరియు దీంతో భూ తగాదాలు తగ్గి రైతులకు మంచిగా కలిసిమెలిసి సోదర భావంతో ఉండే విధంగా దారులు తీస్తాయి అన్నారుఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆదర్శ్ కుమార్ ఆర్ ఐ, శంకర్ రెడ్డి, ఏవన్, ఏఈఓ వెంకటేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, గ్రామ ఉప సర్పంచ్ వినోద ఆంబోజీ, గ్రామ మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మల్లికార్జున్ పాటిల్,వైజ్యనాథ్ శివారెడ్డి,హన్మరెడ్డి, యువజన సంఘం లీడర్స్ కోటారి నర్సింలు, ఖలేద్, హఫేజ్, కె, కె, నర్సింలు,సంగయ్య సౌకారి, జగన్నాథ్, రాజేష్ ,లాలప్ప, అర్జున్,డిలార్ రాజప్ప, రాహుల పాటిల్, డి,సంజివు కుమార్, సంగయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా యోగ దినోత్సవం









సమస్త ప్రక్షాళనం/హత్నూర అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం రత్నపురి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నస్తీపూర్ ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో యోగాసనాలు వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకనాథం, డాక్టర్ వి ఆర్ ఆర్ డాట్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పాటు దీర్ఘాయుష్షు పొందవచ్చన్నారు.విద్యార్థులకు ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తిని పెంచుతుంది దాని వల్ల పాఠం వినటం గుర్తుంచుకోవడం సులభం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రత్నపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి రఘు, ఉపాధ్యాయులు నరేష్, విద్యా వాలంటీర్ ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామమోహంలో కన్నబిడ్డను బలి చేసిన తల్లి..

కామమోహంలో కన్నబిడ్డను బలి చేసిన తల్లి..
ప్రియుడితో ఏకాంతంగా ఉన్న వేళ ఏడ్చాడని..
ప్రియుడితో ఉన్న సమయంలో అడ్డువస్తున్నాడనే కారణంతో రెండేళ్ల కుమారుడిని తల్లి, ఆమె ప్రియుడు కలిసి హత్య చేసిన ఘటన మేడ్చల్ జిల్లాలో కలకలం రేపింది. ఫిట్స్‌తో మృతి చెందినట్లు నమ్మించి అంత్యక్రియలు నిర్వహించినా, 20 రోజుల తర్వాత నిజం బయటపడడంతో పోలీసులు తల్లిని అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న ప్రియుడి కోసం గాలిస్తున్నారు.

కన్నప్రేమ కరువైంది.

కామమోహంలో కళ్లు మూసుకుపోయిన ఓ తల్లి, కళ్లముందే తిరుగుతున్న తన రెండేళ్ల కుమారుడిని కిరాతకంగా హత్య చేసింది. ప్రియుడితో ఏకాంతంగా ఉన్న సమయంలో అడ్డువస్తున్నాడనే కారణంతో చిన్నారిని నేలకేసి కొట్టి చంపేసింది. అనంతరం ఏమీ తెలియనట్లు నటిస్తూ, ఫిట్స్ రావడంతో మృతి చెందాడని భర్తను నమ్మించి అంత్యక్రియలు కూడా నిర్వహించింది. అయితే, ఇరవై రోజుల తర్వాత ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి, జ్యోతి దంపతులు ప్రస్తుతం మేడ్చల్ జిల్లా కీసరలో నివాసం ఉంటున్నారు. స్వామి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరికి నాలుగేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు హరికృష్ణ ఉన్నారు.



పోలీసుల వివరాల ప్రకారం, జ్యోతికి పెళ్లికి ముందే యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపూర్ గ్రామానికి చెందిన నవీన్‌తో పరిచయం ఉండేది. వివాహం అనంతరం కూడా ఆ పరిచయం వివాహేతర సంబంధంగా కొనసాగింది. భర్త విధులకు వెళ్లిన సమయంలో నవీన్ తరచూ జ్యోతి ఇంటికి వచ్చేవాడని పోలీసులు తెలిపారు. గత నెల 29న కూడా స్వామి డ్యూటీకి వెళ్లిన తర్వాత నవీన్ ఇంటికి వచ్చాడు. ఇద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో రెండేళ్ల హరికృష్ణ గట్టిగా ఏడవడం ప్రారంభించాడు. దీంతో కోపానికి గురైన నవీన్, “ఈ బిడ్డ అడ్డుగా ఉన్నాడు.. చంపేద్దాం” అని చెప్పగా, జ్యోతి కూడా అంగీకరించినట్లు విచారణలో వెల్లడైంది. ఇద్దరూ కలిసి చిన్నారి కాళ్లు పట్టుకుని గాల్లోకి ఎత్తి నేలకేసి బలంగా కొట్టారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు.

హత్య అనంతరం జ్యోతి, తన కుమారుడు ఫిట్స్ రావడంతో చనిపోయాడని భర్తను నమ్మించింది. అనంతరం చిన్నారి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్‌కు తీసుకెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే, గత కొన్ని రోజులుగా భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన స్వామి, బంధువుల సమక్షంలో జ్యోతిని నిలదీశాడు. దీంతో ఆమె జరిగిన విషయాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం. వెంటనే స్వామి కీసర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తీగుల్ గ్రామంలో చిన్నారి మృతదేహాన్ని వెలికితీసి, మేజిస్ట్రేట్ సమక్షంలో రీ–పోస్టుమార్టం నిర్వహించారు. నిందితురాలు జ్యోతిని అరెస్ట్ చేసిన పోలీసులు, పరారీలో ఉన్న నవీన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇరవై రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితులకు కఠినమైన శిక్ష విధించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై భారం..




సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ ప్రవేట్ విద్యాసంస్థల దోపిడీనారికట్టాలి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

ఆర్టిఏ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్యూా×ఖీఱూ. ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేస్తున్నాయని విద్యను వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి కుటుంబాలపై తీరా ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. విద్యకు చట్టం ఆర్టిఏ ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25% సీట్లను ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచితంగా కేటాయించే వలసిన అవసరం ఉన్నప్పటికీ చాలా విద్యాసంస్థలు ఆ నిబంధనలు అమలు చేయకుండా తమ హిస్టరీగా ప్రార్థిస్తున్నాయి విద్యను వ్యాపారం వస్తువుగా మార్చి లక్ష రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు అడ్మిషన్ ఫీజు ట్యూషన్ ఫీజులు పుస్తకాల యూనిఫామ్ రానా చార్జీల పేరుతో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తూ వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని పాఠశాల భవనాలు ఆధునికరణ డిజిటల్ తరగతులు గదులు మెరుగైన మౌలిక సదుపాయాలు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు జ్ఞానమైన విద్య అందించే ఎందుకు కృషి చేస్తుందన్నారు ప్రైవేట్ పాఠశాలలపై ఉన్న ఆకర్షణ కారణంగా తల్లిదండ్రులు అప్పులు చేసి మరి తమ పిల్లలకు అక్కడ చేర్పిస్తున్నారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో బోధన ప్రమాణాలు సౌకర్యాలు మెరుగుపడుతుందని తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో పడి ప్రభుత్వ ఉద్యోగస్వలను సద్విని చేసుకోవాలని తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు విద్యార్థులు విజ్ఞానిక సామాజిక ప్రజాసమ విలువలను పెంపొందించేందుకు స్టడీస్టబుల్ సక్సెస్ నినాదంతో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జూన్ 21 22వ తేదీల్లో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పవన్. రమేష్. రూపేష్. రవి. తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ లా ఫోరమ్

## నూతన కమిటీ ఎన్నిక



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ సంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరమ్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ సమక్షంలో ఘనంగా నిర్వహించగా, జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాబ్లిమేట్ గ్రామం నారాయణఖేడ్ మండల ఉప సర్పంచ్ ను రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఈ. కిశోర్ కుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించగా, టేకూర్ ఉప సర్పంచ్ నర్సింలును జిల్లా అధ్యక్షుడిగా, మల్కాపూర్ ఉప సర్పంచ్ ప్రవీణ్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. నూతన కమిటీ జిల్లా వ్యాప్తంగా ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులను సమావేశంలో పాల్గొన్న ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ప్రజాసేవలే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆకాంక్షించారు.

## విష్ణు పాఠశాలలో

## ఘనంగా యోగ దినోత్సవం




సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని విష్ణు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఒక రోజు ముందుగానే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రార్థన గీతంతో ప్రారంభించారు. ఈ యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవీణ్ రెడ్డి, బి వి ఆర్ ఐ టి పి డి మాధవి, హాజరై యోగ ప్రాముఖ్యత గురించి విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు చేస్తూ యోగ ఆసనాలను చేయించారు. యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ వయసుతో సంబంధం లేకుండా యోగ ఆసనాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగజ్యోతి, ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్,పాఠశాల ఏవో సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నరహరి బ్యాంకు లాకర్లను బద్దలుకొట్టిన ఏసీబీ అధికారులు - భారీగా డబ్బు, బంగారం చూసి షాక్!

: ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరక్టర్ సుంకరి నరహరి బ్యాంకు లాకర్లను తాజాగా ఏసీబీ అధికారులు బద్దలు కొట్టారు. లాకర్లో ఏకంగా 1.50 కోట్ల నగదు బయటపడింది. బ్యాంకు లాకర్‌లో భారీగా నగదు చూసిన ఏసీబీ అధికారులు విస్తుపోయారు. ఈ కేసులో ఆయన్ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. ఈ నెల 16న నరహరి నివాసంతో పాటు ఆయన బంధువులు, కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో 10 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. సోదాల్లో రంగారెడ్డి జిల్లాలో 5 ఓపెన్ ప్లాట్లు, 1.24 ఎకరాల వ్యవసాయ భూమి, పుప్పాలగూడలో 2,500 చదరపు అడుగుల ఫ్లాట్, నార్సింగిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, రాజేంద్రనగర్‌లో మరో ఫ్లాట్, గచ్చిబౌలిలో జీ+3 భవనం, ఛత్రినాకలో జీ+2 భవనం, నిందితుడి ఇంట్లో రూ.1.54 కోట్ల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.2.29 కోట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.5.04 కోట్లు గుర్తించారు.

సుమారు 1.3 కిలోల బంగారు ఆభరణాలు, 8 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఆస్తుల విలువ మొత్తం రూ.13.05 కోట్లుగా ఏసీబీ అధికారులు అంచనా వేసినప్పటికీ బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. అయితే షాలిబండలోని కెనారా బ్యాంకు లాకర్ తాళం ఏసీబీ అధికారులకు ఇచ్చే విషయంలో నరహరి మొండికేసినట్టు తెలుస్తోంది. అయితే కోర్టు ద్వారా సెర్చ్ వారెంట్ తీసుకుని అధికారులు లాకర్లను బద్దలు కొట్టినట్టు సమాచారం. లాకర్‌లో రూ.1.50 కోట్లతో పాటు బంగారు బిస్కెట్లు, బంగారం మొత్తం 2 కిలోల మేర ఉన్నట్టు గుర్తించినట్టు తెలుస్తోంది.

నరహరి బ్యాంకు లాకర్‌లో రూ.కోటిన్నర నగదు గుర్తించిన ఏసీబీ



నరహరి బ్యాంకు లాకర్‌లో రూ.కోటిన్నర నగదు గుర్తించిన ఏసీబీ
(జుఎం దీప్షుతీఫ్)

డిప్యూటీ సర్వేయర్‌గా కారుణ్య నియామకం : జిల్లాల సరిహద్దుల్లో ఉండే భూ వివాదాల ఫైల్స్‌ను తనదైన శైలిలో క్లియర్ చేయడంలో సిద్ధహస్తుడిగా నరహరిరావుకు పేరుంది. రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో పని చేసిన సమయంలో కొందరు ప్రజాప్రతినిధుల భూ సమస్య పరిష్కారంలో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కారుణ్య నియామకం ద్వారా 18వ ఏట డిప్యూటీ సర్వేయర్‌గా శాఖలో చేరిన నరహరి రావు, పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. 2016లో పదోన్నతి పొంది, 2020 వరకు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఆ సమయంలో ఆరోపణలు రావడంతో హైదరాబాద్ శిక్షణా కేంద్రానికి ప్రభుత్వం బదిలీ చేసింది. 2024 నుంచి 2025 వరకు హెచ్ఎండీఏ ప్రాజెక్ట్ కార్యాలయంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం డిప్యూటీ డైరెక్టర్ హోదాలో హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్నారు. విలువైన భూములకు సంబంధించిన దస్త్రాల పరిష్కారంలో ఆయన జోక్యాన్ని అధికారులు వెలికి తీస్తున్నారు.

# వణికిస్తున్న ప్రాణాంతక ఈగ..

ప్రపంచ దేశాలను భయపెట్టే అమెరికాను ఓ ఈగ హడలెత్తిస్తోంది. కొద్ది రోజులగా టెక్సాస్‌లోని పాడి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. న్యూ వరల్డ్ స్క్రూవార్మ్‌గా పిలిచే ఈగ పాడి రైతులను నష్టాల పాలు చేస్తోంది. దాంతో ఈగ కోసం ప్రభుత్వమే రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆడ ఈగల్లో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి స్టెరిలైజ్ చేసిన మగ ఈగలను సిద్ధం చేస్తోంది. ఆ ఈగలు పరాన్న జీవులు కావడంతో ఆవులు, గేదెలు, గుర్రాలు, గొర్రెలపై వాలుతున్నాయి. పూర్తిగా ఎదిగిన స్క్రూవార్మ్ పశువులపై గాయాలున్న చోట వందల సంఖ్యలో గుడ్లు పెడుతుంది. గుడ్ల నుంచి బయటకు వచ్చిన లార్వాలు అక్కడే మాంసం తింటూ ఎదుగుతాయి. పశువుల పుండే వాటికి ఆవాసం. రెక్కలొచ్చిన తర్వాత ఎగిరిపోతాయి. మరో పశువుపై వాలి సంతతిని వృద్ధి చేస్తాయి. టెక్సాస్‌లో ప్రాణాంతక స్క్రూవార్మ్ ఈగ ఓ దూడను గాయపరచడంతో అధికారులు అలర్టయ్యారు. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. టెక్సాస్ నుంచి పశువులు, గుర్రాల దిగుమతిని కెనడా నిషేధించింది. అమెరికాకు స్క్రూవార్మ్ కొత్తదేమీ కాదు. ఈ ప్రమాదకర పరాన్నజీవి మళ్లీ కనిపించి పశుసంవర్థక రంగానికి పెనుముప్పుగా మారింది. ఈ వ్యాధి ప్రధానంగా పశువులను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, అరుదుగా మనుషులకు కూడా సోకుతుంది. గతంలో ఓ వ్యక్తికి సోకిన కేసులో శస్త్రచికిత్స ద్వారా పురుగులను తీసేసి మందులతో నయం చేశారు. పశువుల రక్తమాంసాలు రుచి మరిగిన ప్రాణాంతక ఈగలను అంతం చేయడం అంత ఈజీ కాదు. ఇది చాలా వ్యయప్రయాసలతో కూడిన ప్రక్రియ. మెక్సికోలో ఈగల లార్వాల ఉనికిని గుర్తించడానికి జాగిలాలను ఉపయోగిస్తున్నారు. ఇవి వాసన ద్వారా లార్వాలను పసిగడతాయి. స్క్రూవార్మ్ ఈగలను అరికట్టడానికి పెద్ద తతంగమే ఉంటుంది. వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలి అన్నట్లుగా ఈగలను ఈగలతోనే నియంత్రిస్తారు. మగ ఈగలను సేకరించి, ప్రయోగశాలలో స్టెరిలైజ్ చేస్తారు. ఇలాంటి కోట్లాది మగ ఈగలను హెలికాప్టర్ల ద్వారా ప్రభావిత ప్రాంతాల్లో వదులుతారు. ఇవి ఆడ ఈగలతో జతకడతాయి. దాంతో ఆడ ఈగల్లో సంతానోత్పత్తి సామర్థ్యం క్షీణిస్తుంది. అమెరికాలో ఇలాంటి ఈగల బెడద ఇదే మొదటిసారి కాదు. 1960, 1970వ దశకంలోనూ ఈగలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఇంట్లో పెంచుకొనే కుక్కలు, పిల్లులకు కూడా ఇవి వ్యాప్తి చెందుతాయి.

# ఎదుటివారు అబద్ధం చెప్తున్నారా..? ఈ సింపుల్ ట్రిక్స్‌తో ఈజీగా కనిపెట్టేయండి..



మనుషుల ప్రవర్తనను అంచనా వేయడం ఒక కళ. ముఖ్యంగా ఒక వ్యక్తి నిజం మాట్లాడుతున్నాడా లేక అబద్ధాలతో బురిడీ కొట్టిస్తున్నాడా అనేది తెలుసుకోవడం ప్రస్తుత రోజుల్లో చాలా అవసరం. కొంచెం గమనించే శక్తి ఉంటే చాలు.. అబద్ధాలకోరులను ఈజీగా కనిపెట్టేయొచ్చు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఎదుటివారు చెప్పేది నిజమేనా?.. ఈ డౌట్ ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో ఒక సందర్భంలో వచ్చే ఉంటుంది. వ్యాపారంలో పార్ట్‌నర్స్, ఆఫీసులో సహోద్యోగులు లేదా వ్యక్తిగత జీవితంలో స్నేహితులు.. ఎవరైనా మనల్ని మోసం చేస్తున్నారా లేదా అనేది తెలుసుకోవాలనే కుతూహలం అందరికీ ఉంటుంది. దీని కోసం లై డిటెక్టర్ టెస్టులు అవసరం లేదు. సైకాలజీ ప్రకారం.. ఒక వ్యక్తి అబద్ధం చెబుతున్నప్పుడు వారి బాడీ లాంగ్వేజ్, మాట్లాడే తీరులో కొన్ని స్పష్టమైన మార్పులు వస్తాయి. కొంచెం గమనించే శక్తి ఉంటే చాలు, ఆ అబద్ధాలకోరులను ఈజీగా పసిగట్టేయవచ్చు. ఆ అద్భుతమైన సైకలాజికల్ టిప్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

ప్రవర్తనలో ఆకస్మిక మార్పు

సాధారణంగా కళ్లు తిప్పడాన్ని మాత్రమే అబద్ధానికి సంకేతంగా భావిస్తారు. కానీ అది పూర్తిగా నిజం కాదు. నిజమైన మార్పు వారి హావభావాలలో కనిపిస్తుంది. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే వ్యక్తి.. మీరు ఏదైనా అడగగానే అకస్మాత్తుగా కంగారుపడినా లేదా తానేమీ తప్పు చేయలేదని నిరూపించుకోవడానికి అతిగా ప్రశాంతంగా ఉన్నట్లు నటించినా అక్కడ ఏదో తేడా ఉందని గ్రహించాలి.

కథలో పొంతన ఉండదు

నిజం చెప్పే వ్యక్తిని ఆ సంఘటన గురించి ఎన్నిసార్లు, ఎప్పుడు అడిగినా ఒకే విషయాన్ని స్పష్టంగా చెబుతారు. కానీ అబద్ధం చెప్పే వారికి వారు సృష్టించిన తప్పుడు కథను గుర్తుంచుకోవడం కష్టం. సమయం గడిచేకొద్దీ వారు చెప్పే మాటలు మారుతుంటాయి. ముందు చెప్పిన దానికి, తర్వాత చెప్పే దానికి మధ్య అస్సలు లింక్ ఉండదు.అబద్ధం చెప్పేటప్పుడు మనసులో తెలియని భయం, నెర్వస్‌నెస్ ఉంటాయి. దీనివల్ల వారు పదే పదే ముఖాన్ని తాకడం, ముక్కు తడుముకోవడం, కర్చీఫ్‌తో తుడుచుకోవడం లేదా చేతిలో ఉన్న వస్తువులతో ఆడుకోవడం వంటివి చేస్తారు. కొందరు కళ్లలోకి చూడటానికి భయపడితే.. మరికొందరు తాము చెప్పే అబద్ధాన్ని నమ్మించడానికి రెప్పవాల్చకుండా తీక్షణంగా కళ్లలోకి చూస్తారు. ఈ అతి చూపు కూడా అబద్ధానికి సంకేతమే.

ఆలోచించడానికి టైమ్ గ్యాప్

నిజం చెప్పడానికి మెదడు పెద్దగా శ్రమించక్కర్లేదు, కానీ అబద్ధాన్ని సృష్టించడానికి మెదడుకు చాలా పని ఉంటుంది. అందుకే మీరు అడిగిన వెంటనే సమాధానం చెప్పకుండా.. మీరు అడిగిన ప్రశ్ననే మళ్లీ మిమ్మల్ని అడగడం, నత్తిగా మాట్లాడటం లేదా "అదా.. అది వచ్చి.." అంటూ కాసేపు టైమ్ తీసుకోవడం చేస్తారు. ఆ గ్యాప్‌లో వారు కొత్త అబద్ధాన్ని అల్లుతుంటారన్నమాట.అబద్ధాలకోరులు తమను తాము డిఫెండ్ చేసుకోవడానికి విపరీతంగా ప్రయత్నిస్తారు. మీరు అడగని విషయాలను కూడా పూసగుచ్చినట్లు, అతిగా వివరిస్తారు. చిన్న విషయానికి కూడా ఎక్కువగా స్పందిస్తూ, మిమ్మల్ని నమ్మించడానికి లాజిక్కులు మాట్లాడుతుంటే వారు ఏదో పెద్ద విషయాన్ని దాస్తున్నారని అర్థం చేసుకోవచ్చు.

# 'ఆ ప్రయోజనం దక్కే వరకు అమెరికాతో వాణిజ్య ఒప్పందం జరగదు'- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కీలక ప్రకటన




భారత్- అమెరికా ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (దీూ) అమలుపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు మెరుగైన ప్రయోజనం లభించకపోతే ఈ ఒప్పందం అమలు చేయలేమని స్పష్టం చేశారు. ప్రస్తుతం చర్చల్లో మిగిలి ఉన్న ప్రధాన అంశం టారిఫ్‌లేనని అన్నారు. బీజేపీ హెడ్ క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడిన గోయల్ పలు అంశాలపై స్పందించారు. భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం దాదాపు పూర్తయిందని భారత్‌కు అమెరికా రాయబారి సెర్జియో గోర్ చేసిన వ్యాఖ్యలపైనా గోయల్ మాట్లాడారు. ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్ ఇప్పటికే ఖరారైందని, దానిని రెండు దేశాలు కూడా ప్రకటించాయని చెప్పారు. ఆ తర్వాత అమెరికా సుప్రీం కోర్టు టారిఫ్స్‌కు సంబంధించి ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కొన్ని అంశాలు మళ్లీ తెరపైకి వచ్చాయన్నారు.

'పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు తక్కువ సుంకాల ప్రయోజనం ఉండాలి. ఆ అంశం పరిష్కారమైతేనే వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తుంది' అని పీయూష్ గోయల్ వివరించారు. అంటే ఇక్కడ అమెరికా మార్కెట్లో భారత్‌కు లభించే అవకాశాలు ఇతర దేశాల కంటే మెరుగ్గా ఉండాలని, లేకపోతే ఒప్పందం వల్ల ఆశించిన ప్రయోజనాలు దక్కవని భారత్ భావిస్తున్నట్లు గోయల్ వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. కొంత కాలంగా భారత్- అమెరికా తమ ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల్ని మరింత బలోపేతం చేసేందుకు సుదీర్ఘంగా చర్చలు జరుపుతున్నాయి.

ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది

ఇంకా ఇటీవలి కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో భారత కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపైనా ఆందోళనల్ని కేంద్ర మంత్రి గోయల్ కొట్టిపారేశారు. 'భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయి. రాబోయే రోజుల్లో రూపాయి విలువ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటుంది.' అని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ఇదే ఆర్థిక బలంతో రూపాయి కూడా పుంజుకుంటుందని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో మే నెలలో డాలరుతో చూస్తే రూపాయి విలువ భారీగా పతనమై రూ. 96.96 వద్ద ఆల్ టైమ్ లోను తాకింది. అక్కడి నుంచి కాస్త పుంజుకొని ఇప్పుడు రూ. 95 దిగువకు చేరింది.

38 దేశాలతో ఒప్పందాలు

మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్- ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాల్ని మరింత వేగంగా విస్తరించిందన్నారు పీయూష్ గోయల్. గత 12 ఏళ్ల కాలంలో మొత్తం 38 దేశాలతో కలిపి మొత్తం 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఈ ఒప్పందాల ద్వారా భారత ఎగుమతులకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయని, పెట్టుబడులు కూడా పెరిగాయని అన్నారు. అంతర్జాతీయ వాణిజ్యంలో ఇది భారత్ పాత్ర మరింత బలోపేతమయ్యేలా చేసిందని స్పష్టం చేశారు.

12 ఏళ్లగా ఎరువుల ధరలు పెంచలేదు

వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం చూపే అంశాల గురించి ప్రశ్నించగా- 'ప్రభుత్వం ఇప్పటికే తగిన చర్యలు చేపడుతోందని' గోయల్ తెలిపారు. రైతులకు ఎరువుల సబ్సిడీ రూపంలో తమ మద్దతు కొనసాగుతుందన్నారు. గత 12 ఏళ్లుగా ఎరువుల ధరలు పెరగకుండా కేంద్ర ప్రభుత్వం సుమారు 90 శాతం వరకు సబ్సిడీ భారం భరిస్తోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని గోయల్ చెప్పారు. 'ఈ 12 ఏళ్లు కేవలం ఆరంభం మాత్రమే. భారత ప్రజలతో కలిసి వికసిత్ భారత్ నిర్మాణమే మా లక్ష్యం' అని గోయల్ తెలిపారు.

# రూ.1500 కోసం యువకుడి దారుణ హత్య- రాయితో తల నుజ్జు నుజ్జు చేసి బావిలో పడేసిన మైనర్లు- ఏడుగురు అరెస్ట్

1500 : పైసల కోసం ప్రాణాలు తీస్తున్న ఘటనలు ఇటీవలి కాలంలో మనం వార్తల్లో వింటూనే ఉన్నాం. డబ్బుల విలువేమో కానీ మనిషి ప్రాణాలకు మాత్రం విలువ లేకుండా పోతోంది. కేవలం 1500 రూపాయల అప్పు విషయంలో ముదిరిన వివాదం, ఒక యువకుడిని అత్యంత దారుణంగా హత్య చేసేలా చేసింది. పక్కా సినిమా స్టోరీని తలపించే ఈ ఘటన వెనుక ఉంది 18 ఏళ్లు కూడా నిండని ఏడుగురు మైనర్లు.పోలీసుల వివరాల ప్రకారం, ఛత్తీస్‌గఢ్ దుర్గ్ జిల్లా మోహన్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం జరిగింది. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వలేదన్న కోపంతో ఏడుగురు మైనర్లు కలిసి ఒక యువకుడిని అత్యంత దారుణంగా చంపేశారు. ఆధారాలు దొరకకుండా ఉండేందుకు మృతదేహాన్ని బావిలో పడేయడం గమనార్హం. ఈ అంతుచిక్కని కేసును పోలీసులు కేవలం 24 గంటల వ్యవధిలోనే ఛేదించడం విశేషం.

అయితే, పోలీసుల దర్యాప్తులో హత్యకు గల కారణాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడు, ప్రధాన నిందితుడి దగ్గర కొద్ది రోజుల కిందట రూ.1500 అప్పుగా తీసుకున్నాడు. పలుమార్లు అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని కోరినా స్పందించకపోవడంతో నిందితుడు అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.

రాయితో తలపై కొట్టి చంపేశారు!

జూన్ 17న రాత్రి పక్కా పథకం ప్రకారం ప్రధాన నిందితుడు, యువకుడిని రైస్ మిల్లుకు రావాలని పిలిచాడు. అప్పటికే అక్కడ అతడి మిగతా మైనర్ స్నేహితులు కాపు గాచి ఉన్నారు. యువకుడు అక్కడికి చేరుకోగానే అంతా కలిసి అతడిని చుట్టుముట్టారు. తొలుత అక్కడ సమీపంలో ఉన్న పెద్ద రాయితో యువకుడి తలపై బలంగా దాడి చేశారు. తర్వాత కట్టర్‌తో ఛాతి, పొట్ట, వీపు భాగాల్లో పలుమార్లు పొడిచారు. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మరణించాడు.

దారుణ హత్య చేసిన మైనర్లు, నేరాన్ని కప్పిపుచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు నిందితులు, ఆ యువకుడి మృతదేహాన్ని సమీపంలోని బావిలో పడేసి ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. జూన్ 18న స్థానికులకు బావిలో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆ మృతదేహాన్ని వెలికితీసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి తలపై గాయాల్ని గుర్తించడంతో ఇది హత్యేనని నిర్ధరణకు వచ్చారు.

కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మోహన్ నగర్ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించారు. సీసీటీవీ ఫుటేజ్, స్థానికుల నుంచి సేకరించిన సమాచారం, సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ చేపట్టారు. దర్యాప్తులో ఏడుగురు మైనర్లు హత్యలో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. వారందరినీ అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారని చెప్పారు. మృతుడి హత్యకు ఉపయోగించిన రాయి, కట్టర్‌తో పాటు ఇతర కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనలో పాల్గొన్న వారంతా మైనర్లేనని పోలీసులు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీలే హత్యకు ప్రధాన కారణంగా ప్రాథమిక దర్యాప్తులో తేలిందని దుర్గ్ ఏఎస్పీ మణి శంకర్ చంద్ర చెప్పారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాల్ని సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం రూ. 1500 కోసం మైనర్లు ఇంతటి దారుణానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

డబ్బుల విషయంలో గొడవ వ్యక్తి మృతి(మరో ఘటన)

కొద్దిరోజుల క్రితం మధ్యప్రదేశ్‌లోనూ ఇలాంటి ఘటనే ఒకటి జరిగింది. ఒక పార్టీలో డబ్బుల తగాదా కారణంగా నలుగురు స్నేహితులు ఒక వ్యక్తిపై దాడి చేసి చంపినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. అయితే, సమగ్ర దర్యాప్తు అనంతరం నిందితులందరినీ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది.

పోలీసుల కథనం ప్రకారం, ఇండోర్‌కి చెందిన బాధితుడు తన పరిచయస్తులతో కలిసి ఒక గదిలో పార్టీకి హాజరయ్యాడు. ఆ సమయంలో వారిమధ్య డబ్బు లావాదేవీకి సంబంధించి వాగ్వాదం చెలరేగింది. దీంతో నలుగురు స్నేహితులు ఆ వ్యక్తిపై దాడి చేశారు. అయితే, అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. మొదట్లో, దర్యాప్తు అధికారులు ఈ విషయాన్ని ప్రమాదంగా మరణంగా భావించారు. అయితే, లోతైన విచారణలో హత్య జరిగినట్లు ఆధారాలు లభించడంతో, పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

# కుర్చీలు దొరకట్లేదు.. కర్ణాటక హైకోర్టులో న్యాయవాదుల ఇబ్బందులు



కర్ణాటక హైకోర్టులోని కోర్టు గదులు తీవ్ర రద్దీతో కిక్కిరిసిపోతున్నాయని, ముఖ్యంగా న్యాయవాదుల కోసం ఉద్దేశించిన కుర్చీలను కొత్తగా వచ్చిన న్యాయ విద్య ఇంటర్న్‌లు ఆక్రమించుకుంటున్నారని ఆందోళన వ్యక్తమైంది. ఈ సమస్యపై స్పందించిన ఓ సిట్టింగ్ జడ్జి, రద్దీని నియంత్రించడానికి ఆచరణాత్మక పరిష్కారాలు సూచించాలని న్యాయవాదులను కోరారు.

శుక్రవారం కోర్టు హాల్ నంబర్ 14లో జస్టిస్ ఎం. నాగప్రసన్న విచారణ జరుపుతుండగా, సీనియర్ న్యాయవాది కేవన్ ఫణీంద్ర ఈ అంశాన్ని ప్రస్తావించారు. కోర్టు గదుల్లో కనీసం నిలబడటానికి కూడా చోటు ఉండటం లేదని, ముఖ్యంగా మధ్యాహ్నం తర్వాత పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోందని తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ నాగప్రసన్న, "దీనికి మీరంతా ఓ పరిష్కారం చెప్పండి, నేను అమలు చేస్తాను" అని అన్నారు. ఇంటర్న్‌లు కుర్చీలు ఖాళీ చేయడం లేదని ఫణీంద్ర చెప్పగా, "ఇంటర్న్‌ల విషయంలో ఏం చేయాలి? వాళ్లను రావద్దని చెప్పండి. వాళ్లు కుర్చీల్లో కూర్చోవడానికి వీల్లేదు" అని జస్టిస్ వ్యాఖ్యానించారు.కోర్టులో రద్దీకి గల కారణాలపైనా ఈ సందర్భంగా చర్చ జరిగింది. రోజువారీగా కొత్త కేసులను, మల్టిపుల్ కాజ్‌లిస్ట్‌లను విచారణకు లిస్ట్ చేయడం వల్ల న్యాయవాదులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులోనే ఉండాల్సి వస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఉదయం, మధ్యాహ్నం విచారణకు వచ్చే కేసులను వేర్వేరుగా లిస్టింగ్‌లో చూపిస్తే రద్దీ తగ్గొచ్చని అదనపు సొలిసిటర్ జనరల్ అరవింద్ కామత్ సూచించారు.గతంలో నిర్దిష్ట రోజుల్లో మాత్రమే కొత్త కేసులను విచారణకు తీసుకునేవారని, న్యాయవాదుల కోరిక మేరకే రోజువారీ విచారణకు మార్పు చేశామని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఏదేమైనా, ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, గతంలోనూ ఇలాంటి ఫిర్యాదుల నేపథ్యంలో ఇంటర్న్‌ల ప్రవేశాన్ని నియంత్రించేందుకు హైకోర్టు ప్రత్యేక పాసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

విలేకరుల కావలెను
WANTED REPORTERS
సమస్త ప్రజల కోసం ...... సమస్త ప్రజలతో...
సమస్త ప్రక్షాళనం
జాతీయ తెలుగు దినపత్రిక
https://epaper.samastaprakshalanam.in
మీ కలల జర్నలిజం కెరీర్‌కు ఇదే సరైన అవకాశం!
కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలుగు దినపత్రికలో పని చేయడానికి విలేకరులు కావలెను
మీ ప్రాంతంలో మీకంటూ ఒక గుర్తింపు కావాలా?
సమాజంలో మీ మాటకు విలువ రావాలా?
ప్రజల కోసం రాయడం మీ లక్ష్యమా?
అయితే "సమస్త ప్రక్షాళనం" మీకోసం వేచి ఉంది!
PRESS
అందుబాటులో ఉన్న పదవులు & ఫీజులు
మండల విలేకరులు ₹1500/-
నియోజకవర్గ ఇంచార్జ్‌లు ₹2500/-
జిల్లా ప్రతినిధులు ₹4000/-
ఇప్పుడే సంప్రదించండి: | 9959479375, 6309761306
దయచేసి టైమ్‌పాస్ కోసం కాల్ చేయవద్దు.
నిజమైన ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి.

# ట్రైన్ లేదా రైల్వే స్టేషన్లలో ఈ తప్పు చేస్తే బాదుడే.. ఏకంగా రూ.5 వేల జరిమానా.. జులై 1 నుంచే అమల్లోకి..




రైల్వేశాఖ జరిమానా నిబంధనల్లో సవరణలు చేసింది. రైల్వే నిబంధనలను ఉల్లంఘించేవారిపై విధించే ఫైన్లను భారీగా పెంచింది. రెట్టింపు చేస్తూ తాజాగా రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. జులై 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. వీటి గురించి సమాచారం చూస్తే..రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైళ్లల్లో టికెట్ తీసుకోకుండా ప్రయాణించేవారిపై కొరడా ఝుళిపించనుంది. ఈ మేరకు టికెట్ లేకుండా ప్రయాణించేవారిపై విధిస్తున్న జరిమానాను మరింత పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు టిక్కెట్లు లేకుండా ప్రయాణించేవారికి విధిస్తున్న జరిమానాకు రెట్టింపు చేసింది. గతంలో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తూ పట్టుబడితే కనీసం రూ.250 జరిమానా విధించేవారు. ఇప్పుడు దానిని రూ.500కు పెంచారు. దీంతో ఇక నుంచి టికెట్ లేకుండా రైలు ప్రయాణం చేస్తే బాదుడు తప్పదు. ఇక వేరొకరి టిక్కెట్టుపై కూడా ప్రయాణం చేస్తే జరిమానా విధిస్తారు. ఈ కొత్త నిబంధనల గురించి తెలియజేస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ జూన్ 18న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే జోన్‌లకు ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.

## రూ.500 జరిమానా

వేరొకరి పేరు మీద టిక్కెట్లు బుక్ చేసుకుని ప్రయాణించే వారిపై కూడా భారీగా జరిమానా విధించనున్నారు. ప్రయాణికుడు పూర్తి టిక్కెట్టు ఛార్జీతో పాటు కనీసం రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికుడు చెల్లించకపోతే ఈ విషయాన్ని కోర్టుకు తీసుకువెళ్లవచ్చు. ఇక రైళ్లలో వస్తువులు అమ్మడం, భిక్షాటన చేయడంపై కూడా జరిమానా పెంచారు. రైళ్లలో లేదా రైల్వే స్టేషన్లలో అనుమతి లేకుండా వస్తువులు అమ్మినా, వీధి వ్యాపారం చేసినా, కొనుగోళ్లు చేయమని ప్రయాణికులను కోరినా రూ.2 వేల వరకు జరిమానా విధిస్తారు. జరిమానా చెల్లించపతే కోర్టుకు వెళ్లాల్సి ఉంటుది. కోర్టులో మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5 వేల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు. పదేపదే నేరం చేసేవారికి ఒక ఏడాది వరకు జైలు శిక్ష పడవచ్చు.

## మద్యం సేవించేవారిపై చర్యలు

ఇక రైళ్లు, రైల్వే స్టేషన్లలో మద్యం సేవించి గొడవ సృష్టించే వారిపై కూడా చర్యలు తీసుకుంటారు. రైళ్లలో లేదా రైల్వే ప్రాంగణంలో మద్యం మత్తులో ప్రయాణికులను వేధించే, దుర్భాషలాడే, గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు ఉంటాయి. అలాంటి వ్యక్తులను రైలు నుండి దించివేసి జరిమానా విధిస్తారు. అలాగే ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు.కొత్త నిబంధనలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు, ఉద్యోగులకు తెలియజేయాలని అన్ని జోన్లకు రైల్వే శాఖ ఉత్తర్వులు పంపింది. వీ అమలు చేసేలా చూడాలని రైల్వే బోర్డు పేర్కొంది. ఏ స్థాయిలోనైనా పాత నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం రైల్వే ప్రాంగణంలో టిక్కెట్టు లేకుండా ప్రయాణించడం, టిక్కెట్ల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడమే ఈ మార్పుల ఉద్దేశమని రైల్వేశాఖ పేర్కొంది.

# రెడ్ రోడ్‌లో యోగా మహాసంగమం.. ప్రధాని మోదీ నేతృత్వంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కోల్‌కతా ముస్తాబైంది. జూన్ 21న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించనున్నారు. “యోగా ఫర్ హెల్తీ ఏజింగ్“ అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కోల్‌కతా ముస్తాబైంది. జూన్ 21న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించనున్నారు. “యోగా ఫర్ హెల్తీ ఏజింగ్” అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.






జూన్ 21, ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వేలాది మంది యోగా సాధకులు ప్రత్యక్షంగా పాల్గొననుండగా, దేశ విదేశాల నుంచి లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనే అవకాశం ఉంది. కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా నిర్వహించే ఈ సామూహిక యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొని దేశ ప్రజలకు మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన యోగా సంగమ్ పోర్టల్‌కు అపూర్వ స్పందన లభించింది. ఇప్పటికే 6 లక్షలకు పైగా సంస్థలు ఇందులో నమోదు కావడం విశేషం. యోగాను ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా అధికారులు పేర్కొంటున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవానికి విశేష ఆదరణ లభిస్తోంది. ఇండియా కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ సమన్వయంతో ప్రపంచవ్యాప్తంగా 210కి పైగా భారతీయ మిషన్లు, దాదాపు 2,500 ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. దీంతో భారతీయ యోగా సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట, హరిద్వార్, కోణార్క్ సూర్య దేవాలయం, హంపి, మహాబలిపురం, హైదరాబాద్ సహా 100 చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు జరగనున్నాయి. భారతీయ సంస్కృతి, వారసత్వం, యోగా సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా స్వీకరించాలనే సందేశాన్ని మరోసారి బలంగా వినిపించనుంది.

# కట కట ఎంత పనైంది.. కట్ల పాము కనిపిస్తే పట్టుకుని పరాచకాలాడాడు.. కట్ చేస్తే,

హైదరాబాద్‌కు చెందిన యువ వ్యాపారవేత్త నవాబ్ సయ్యద్ ఖుమైజ్ మొహిద్దీన్ (30) మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో స్నేహితులతో సరదాగా గడుపుతున్న సమయంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఫామ్‌హౌస్ పరిసరాల్లో కనిపించిన చిన్న పామును చేతితో పట్టుకుని స్నేహితులను భయపెట్టేందుకు ప్రయత్నించగా, అదే పాము అతని బొటనవేలిని కాటేసింది. మొదట్లో కాటును నిర్లక్ష్యం చేసిన ఖుమైజ్ ఆరోగ్యం గంటలోపే విషమించడంతో ఆస్పత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. హైదరాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్నేహితులను సరదాగా భయపెట్టాలని చేసిన ఓ యువ వ్యాపారవేత్త ప్రయత్నం చివరకు అతని ప్రాణాలనే బలితీసుకుంది. ఫామ్‌హౌస్‌లో కనిపించిన ఓ చిన్న పామును చేతితో పట్టుకుని అందరినీ ఆటపట్టించేందుకు ప్రయత్నించిన యువకుడిని.. అదే పాము కాటేయడంతో మృతి చెందాడు. రాజేంద్రనగర్‌కు చెందిన నవాబ్ సయ్యద్ ఖుమైజ్ మొహిద్దీన్ (30) ఓ వ్యాపారవేత్త. స్నేహితులతో కలిసి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌కు వెళ్లిన ఖుమైజ్ అక్కడ సరదాగా గడుపుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఓ చిన్న కట్లపాము కనిపించడంతో దాన్ని చేతులతో పట్టుకున్నాడు. పామును చేతిలో పట్టుకుని స్నేహితులను భయపెట్టాలని ప్రయత్నించాడు. అయితే, ఈ క్రమంలో పాము అతని బొటనవేలిని కాటేసింది. మొదట్లో పాము చిన్నదే కావడంతో పెద్దగా ప్రమాదం ఉండదని భావించిన ఖుమైజ్, కాటు విషయాన్ని నిర్లక్ష్యం చేశాడు. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, చికిత్స అవసరం లేదని స్నేహితులకు చెప్పుకొచ్చాడు. కానీ గంట వ్యవధిలోనే





విషం ప్రభావం చూపడం ప్రారంభమైంది. ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆందోళన చెందారు. వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే పరిస్థితి విషమించిందని వైద్యులు తెలిపారు. చికిత్స పొందుతూ ఖుమైజ్ మృతి చెందాడు. యువ వ్యాపారవేత్త ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్నేహితులతో సరదాగా గడిపిన క్షణాలు చివరకు విషాదంగా మారడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. పాము కాటును నిర్లక్ష్యం చేయొద్దు. ఈ ఘటన మరోసారి పాము కాటు విషయంలో అప్రమత్తత ఎంత అవసరమో గుర్తు చేసింది. పాము చిన్నదైనా, పెద్దదైనా, విషపూరితమా కాదా అన్నది తెలియకపోయినా వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. పామును పట్టుకోవడం, దానితో ఆటలు ఆడటం వంటి చర్యలు ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. వర్షాకాలంలో పాములు ఎక్కువగా బయటకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇళ్ల పరిసరాలు, వ్యవసాయ క్షేత్రాలు, ఫామ్‌హౌస్‌లు, ఖాళీ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పాము కాటేస్తే ఎలాంటి మూఢనమ్మకాలను ఆశ్రయించకుండా వెంటనే సమీప ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# అయోధ్యలో తిరుమల మోడల్... టీటీడీ తరహా పాలనకు నృపేంద్ర మిశ్రా ప్రతిపాదన

అయోధ్య రామ మందిరానికి భక్తులు సమర్పించిన విరాళాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా కీలక ప్రతిపాదన చేశారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో అయోధ్యలో కూడా వృత్తిపరమైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. విరాళాలు, హుండీ కానుకల లెక్కింపులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు తనను తీవ్రంగా బాధించాయని, ఇవి భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని నృపేంద్ర మిశ్రా అన్నారు. ఈ నేపథ్యంలో, ఆలయ ట్రస్టు విజ్ఞప్తి మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా మాట్లాడిన నృపేంద్ర మిశ్రా, ఆలయ నిర్వహణ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పనిచేసిన అనుభవం ఉన్న ఒక స్వతంత్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)ను నియమించాలని, ఉన్నతస్థాయిలో సిబ్బంది నియామకాలను క్రమబద్ధీకరించాలని సూచించారు. టీటీడీలో కమిషనర్ స్థాయి అధికారి సుదీర్ఘకాలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు



నిర్వర్తించే విధానాన్ని ఆయన ఉదహరించారు. టీటీడీ చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను కాకుండా, దాని పాలనా సూత్రాలను అనుసరించడం ద్వారా పారదర్శకతను పెంచవచ్చని వివరించారు.

ప్రస్తుతం సిట్ అధికారులు ఆలయ ఆర్థిక రికార్డులు, బ్యాంకు లావాదేవీలు, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ వివాదాన్ని విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. సిట్ దర్యాప్తులో నిజానిజాలు బయటపడతాయని, భక్తులు ఆందోళన చెందవద్దని కోరారు. కోట్లాది మంది భక్తుల నమ్మకంతో ముడిపడి ఉన్న ఆలయ పవిత్రతను కాపాడేందుకు నిపుణులతో కూడిన నిర్వహణ ఎంతో అవసరమని నృపేంద్ర మిశ్రా అభిప్రాయపడ్డారు.

## దేవుడి విగ్రహం కోసం ఇంత పెద్ద స్కెచ్..?

## షాకింగ్ నిజాలు బయటపెట్టిన పోలీసులు!




రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఆమేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పురాతన దేవాలయ విగ్రహం చోరీ కేసు సంచలనం రేపుతోంది. సైబాద్ గ్రామంలోని లక్ష్మీనారాయణ ఆలయం నుంచి అష్టధాతుతో తయారైన పురాతన విగ్రహం అదృశ్యమైన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. కేవలం 14 రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్టు చేయగా, మరో మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఆమేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పురాతన దేవాలయ విగ్రహం చోరీ కేసు సంచలనం రేపుతోంది. సైబాద్ గ్రామంలోని లక్ష్మీనారాయణ ఆలయం నుంచి అష్టధాతుతో తయారైన పురాతన విగ్రహం అదృశ్యమైన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. కేవలం 14 రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్టు చేయగా, మరో మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాలు మరింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. నిందితుడు గత ఆరు నెలలుగా గూగుల్‌లో పురాతన విగ్రహాల విలువ, వాటి విక్రయాలు, విగ్రహాల్లో దాగి ఉండే విలువైన రత్నాల గురించి విస్తృతంగా సమాచారం సేకరించినట్లు తేలింది. ముఖ్యంగా ఆలయంలోని అష్టధాతు విగ్రహంలో అరుదైన నీలమణి రత్నం పొదిగి ఉందని భావించి దానిపై కన్నేశాడు.

జూన్ 5వ తేదీ రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ఆలయంలోకి చొరబడి విగ్రహాన్ని దొంగిలించిన నిందితుడు, దానిని తన పొలానికి తీసుకెళ్లాడు. అక్కడ నీలమణి కోసం విగ్రహాన్ని ముక్కలుగా పగలగొట్టి వెతికాడు. అయితే ఎలాంటి రత్నం లభించకపోవడంతో అవశేషాలను పొలంలోనే పాతిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన మతపరమైన అంశాలకు సంబంధించినది కావడంతో గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొంది. గ్రామస్థులు నిరసనలు చేపట్టగా, పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేశారు. దర్యాప్తులో భాగంగా 500 సీసీటీవీ ఫుటేజీలు, వెయ్యికి పైగా మొబైల్ నంబర్ల కాల్ డేటాను విశ్లేషించారు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, దొంగతనం చేసిన నిందితుడే తర్వాత గ్రామంలో జరుగుతున్న నిరసనల్లో పాల్గొంటూ పోలీసుల దర్యాప్తును గమనించాడని అధికారులు తెలిపారు. చివరకు.. అతను ఇచ్చిన సమాచారం ఆధారంగా విగ్రహ అవశేషాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వెనుక విగ్రహాల అక్రమ రవాణా ముఠాల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు

## మోదీ, ట్రంప్ భేటీపై కాంగ్రెస్ విమర్శలు- భారత నావికుల మరణాల అంశం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్న

జీ7 సదస్సు సందర్భంగా ఫ్రాన్స్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన అంశాన్ని ప్రధాని మోదీ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో గట్టిగా ప్రస్తావించలేదని ఆరోపించింది. దేశ ప్రయోజనాల కంటే ప్రచారానికే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

శనివారం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా మాట్లాడారు. జీ7 సదస్సు సందర్భంగా మోదీ–ట్రంప్ సమావేశం జరిగిన తీరు దేశ గౌరవానికి తగినట్లుగా లేదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా దాడిలో భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయినా, ఆ అంశంపై ట్రంప్‌ను ప్రధాని నిలదీయలేదని ఆరోపించారు. భారత నావికుల మరణం వంటి కీలక అంశాన్ని పక్కనపెట్టి ఇతర విషయాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఖేరా అన్నారు. ట్రంప్ చేసిన ప్రశంసలతో సంతోషపడటం తప్ప, భారతీయుల ప్రాణనష్టం గురించి స్పష్టంగా మాట్లాడలేదని విమర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం తరఫున వెళ్లిన నాయకత్వం మరింత దృఢంగా వ్యవహరించాల్సిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ ప్రధాని ఇందిరా గాంధీల వైఖరిని కాంగ్రెస్ గుర్తు చేసింది. 2013లో భారత విదేశాంగ శాఖ అధికారి దేవయాని ఖోబ్రగాడే అరెస్టు, అవమానకర వ్యవహారంపై మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అమెరికాకు గట్టి సందేశం ఇచ్చిందని పవన్ ఖేరా అన్నారు. అలాగే దేశ ప్రయోజనాల విషయంలో ఇందిరా గాంధీ ఎప్పుడూ రాజీపడలేదని గుర్తు చేశారు. 1986లో అమెరికాకు చెందిన ‘వాయిస్ ఆఫ్ అమెరికా‘ సంస్థ శ్రీలంకలో, భారత తీరానికి సమీపంగా ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేయాలని భావించినప్పుడు రాజీవ్ గాంధీ ప్రభుత్వం అనుమతించలేదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చాయని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు సంబంధించిన అంశాలనూ పవన్ ఖేరా ప్రస్తావించారు. యూపీఏ హయాంలో పాకిస్థాన్‌ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లోకి తీసుకురావడంలో భారత్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. అయితే ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌ను ట్రంప్ విందుకు ఆహ్వానించడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. మోదీ–ట్రంప్ సమావేశం తర్వాత అమెరికా తీసుకున్న కొన్ని నిర్ణయాలను కూడా కాంగ్రెస్ ప్రస్తావించింది. అమెరికా ఇండో–పసిఫిక్ కమాండ్ పేరును మళ్లీ పసిఫిక్ కమాండ్‌గా మార్చడం, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపిస్తూ మ్యాప్ విడుదల చేయడం, భారతీయులపై ప్రభావం చూపే జుదీ–2, జుదీ–5 వీసాల ప్రక్రియలను నిలిపివేయడం వంటి పరిణామాలను ఖేరా గుర్తు చేశారు. మోదీ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు ఈ అంశాలను కూడా లేవనెత్తాల్సిందని కాంగ్రెస్ అభిప్రాయపడింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య ఒప్పందం, ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ చేసిన కాల్పుల విరమణ వ్యాఖ్యలు, భారతీయ నావికుల మరణాల అంశం వంటి వాటిపై స్పష్టమైన చర్చ జరగాల్సిందని పేర్కొంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఉదాహరణను కూడా పవన్ ఖేరా ప్రస్తావించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఆమె వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారని, అంతర్జాతీయ వేదికలపై నాయకత్వం ఎలా ఉండాలో అది చూపిస్తుందని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఆరోపణలకు భిన్నంగా, జీ7 సదస్సు సందర్భంగా మోదీ తన మీడియా ప్రకటనల్లో సముద్ర మార్గాల భద్రత, నావికుల రక్షణ అంశాలను ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భారతీయ నావికులు సముద్ర వాణిజ్య రంగంలో పనిచేస్తున్నారని, వారి భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు కొనసాగాలని భారత్ ఎప్పటి నుంచో కోరుతోందని చెప్పారు.

# కరోనా అసలు గుట్టు..! వుహాన్ ల్యాబ్‌కు అమెరికా నిధులా? తులసి గబ్బార్డ్ సంచలన వ్యాఖ్యలు!




ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలాలపై మరోసారి చర్చ మొదలైంది. అమెరికా జాతీయ నిఘా సంస్థ మాజీ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కరోనా వైరస్ ఉద్భవానికి సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదానికి కొత్త కోణాన్ని తెరపైకి తీసుకొచ్చారు.ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలాలపై మరోసారి చర్చ మొదలైంది. అమెరికా జాతీయ నిఘా సంస్థ మాజీ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కరోనా వైరస్ ఉద్భవానికి సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదానికి కొత్త కోణాన్ని తెరపైకి తీసుకొచ్చారు.తాజాగా వర్గీకరణ నుంచి తొలగించిన పలు నిఘా పత్రాలను ప్రస్తావిస్తూ, అమెరికా ప్రభుత్వ నిధులతో విదేశాల్లో అనేక బయోల్యాబ్‌లు పనిచేశాయని గబ్బార్డ్ వెల్లడించారు. ఈ సందర్భంగా అమెరికా జాతీయ అలెర్జీ, అంటు వ్యాధుల సంస్థ (చీ×ూ×ఱ) మాజీ డైరెక్టర్ డాక్టర్ ఆంథోనీ ఫౌచీ పాత్రపై ప్రశ్నలు లేవనెత్తారు. కరోనా మహమ్మారి ప్రారంభ దశలో వైరస్ మూలాలపై జరిగిన చర్చల్లో ఫౌచీ ప్రభావం చూపారని, అనంతరం కాంగ్రెస్ ముందు కొన్ని సంబంధాలను ఖండించారని ఆమె ఆరోపించారు.ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (ూణచీ×) విడుదల చేసిన పత్రాల ప్రకారం, అమెరికా గతంలో 30కిపైగా దేశాల్లో 120కు పైగా బయోల్యాబ్‌లకు నిధులు సమకూర్చినట్లు పేర్కొంది. ఈ ల్యాబ్‌లలో కొన్ని ప్రమాదకర వైరస్‌లు, వ్యాధికారక సూక్ష్మజీవులపై పరిశోధనలు నిర్వహించాయని కూడా వెల్లడించింది.అయితే కరోనా వైరస్ నేరుగా చైనాలోని వుహాన్ ల్యాబ్ నుంచి లీకైందని ఈ పత్రాలు నిర్ధారించలేదని నిపుణులు చెబుతున్నారు. కరోనా మూలాలపై అమెరికా నిఘా సంస్థలు గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. కొందరు అధికారులు ల్యాబ్ లీక్ సిద్ధాంతానికి మద్దతు ఇవ్వగా, మరికొందరు వైరస్ సహజసిద్ధంగా ఉద్భవించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. "లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ మహమ్మారి గురించి ప్రజలకు పూర్తి నిజాలు తెలుసుకునే హక్కు ఉంది. పారదర్శకత, జవాబుదారీతనం అవసరం" అని తులసి గబ్బార్డ్ పేర్కొన్నారు. ఆమె వ్యాఖ్యలతో కరోనా మూలాలపై ప్రపంచవ్యాప్తంగా మరోసారి చర్చ వేడెక్కింది.

# పాకిస్తాన్‌ను కుదిపేసిన జంట పేలుళ్లు.. ఏడుగురు మృతి.. పలువురికి తీవ్ర గాయాలు!



పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో శనివారం (జూన్ 20) జరిగిన వరుస పేలుళ్లు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. బన్నూ జిల్లాలోని మార్కాబేరా ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మొదటి పేలుడు ప్రయాణికులతో వెళ్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకోగా, రెండో పేలుడు సహాయక చర్యల కోసం అక్కడికి చేరుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని జరిగినట్లు పోలీసులు తెలిపారు.పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో శనివారం (జూన్ 20) జరిగిన వరుస పేలుళ్లు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. బన్నూ జిల్లాలోని మార్కాబేరా ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మొదటి పేలుడు ప్రయాణికులతో వెళ్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకోగా, రెండో పేలుడు సహాయక చర్యల కోసం అక్కడికి చేరుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని జరిగినట్లు పోలీసులు తెలిపారు.బన్నూ జిల్లా పోలీస్ అధికారి యాసిర్ అఫ్రిది వెల్లడించిన వివరాల ప్రకారం, హతి ఖేల్ గ్రామం నుంచి బన్నూ నగరానికి వెళ్తున్న ఓ ప్యాసింజర్ వ్యాన్ రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డు పక్కన అమర్చిన ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (×జుఱ) పేలింది. ఈ పేలుడు ధాటికి వ్యాన్ తీవ్రంగా దెబ్బతిని, ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మొదటి పేలుడు అనంతరం స్థానికులు, సహాయక బృందాలు బాధితులను రక్షించేందుకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే కొద్దిసేపటికే అదే ప్రాంతంలో మరో పేలుడు సంభవించింది. ఈ రెండో విస్ఫోటనంలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఒక వాహనం ధ్వంసమైంది. మొత్తం రెండు పేలుళ్లలో ఏడుగురు మరణించగా, ముగ్గురు గాయపడినట్లు అధికారులు ధృవీకరించారు.గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించారు. ఘటన అనంతరం భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి, ఫోరెన్సిక్ ఆధారాలను సేకరిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ దాడులకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు.ఈ ఘటనను ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిది తీవ్రంగా ఖండించారు. దాడిపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# డాక్టర్ నూతన్ నాయుడుకు ఐక్యరాజ్యసమితి అవార్డు.. శాంతిమండలి అత్యున్నత పురస్కారం అందుకున్న తెలుగు వ్యక్తి..




విశాఖకు చెందిన ప్రముఖ విద్యా, సాంకేతిక రంగ నిపుణులు డాక్టర్ నూతన్ నాయుడుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి మండలి అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును అందజేసింది. ప్రపంచంలోని 17 దేశాల యూనివర్సిటీల నుండి డాక్టరేట్లు సాధించి, ఐక్యరాజ్యసమితిలోనే కీలక సలహాదారుగా ఎదిగిన నూతన్ నాయకుడు ప్రస్థానం గురించి తెలుసుకుందాం..

డాక్టర్ నూతన్ నాయుడుకు ఐక్యరాజ్యసమితి అవార్డు..

ప్రొఫెసర్ డాక్టర్ నూతన్ నాయుడు సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రపంచ శాంతి, సాంకేతిక నైతికత, సామాజిక సామరస్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు ఆయనకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి మండలి ప్రతిష్టాత్మకమైన టిటులర్ హానర్స్ పురస్కారాన్ని అందజేసింది. ఈ అంతర్జాతీయ పురస్కారం భారతదేశ కీర్తి పటాన్ని ప్రపంచ వేదికపై మరోసారి నిలిపింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన అంతర్జాతీయ ప్రముఖుల సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విశాఖపట్నం మట్టిలో జన్మించిన డాక్టర్ నూతన్ నాయుడు.. ఒక సాధారణ పౌరుడి స్థాయి నుండి అంతర్జాతీయంగా స్థాయికి ఎదగడం అద్భుతమనే చెప్పాలి.

విద్యా రంగంలో చారిత్రాత్మక రికార్డు

డాక్టర్ నూతన్ నాయుడు చదువు, పరిశోధనల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రపంచంలోని 17 ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ ప్రొఫెసర్‌షిప్‌లతో పాటు డాక్టరేట్లను కూడా అందజేశాయి. హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్గనైజేషనల్ న్యూరోసైన్స్, ూ× ఎథిక్స్ వంటి కష్టమైన సబ్జెక్టులలో ఇంతటి గొప్ప గౌరవాన్ని సాధించిన మొట్టమొదటి భారతీయ విద్యావేత్త ఆయనే. మన దేశంలోని ఐఐటీ కాన్పూర్, ఐఐఎం కలకత్తా, ఉస్మానియా, ఆంధ్ర విశ్వవిద్యాలయాలతో పాటు ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఐవీ లీగ్ విద్యాసంస్థలతో ఆయనకు ఉన్నతమైన అనుబంధం ఉంది.

టెక్నాలజీ, కంపెనీల నిర్వహణలో అనుభవం

నూతన్ నాయుడు న్యూరల్ నెట్‌వర్క్స్ అనే అంతర్జాతీయ సంస్థను ఆయన స్థాపించారు. మనుషుల మెదడు ఆలోచించే విధానాన్ని కంప్యూటర్ అల్గారిథమ్స్‌తో కలిపి సరికొత్త డేటా విశ్లేషణ పద్ధతులను కనిపెట్టారు. దీనివల్ల డిజిటల్ ఎన్నికల వ్యూహాలను రూపొందించడంలో ఆయన అంతర్జాతీయంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 25 సంవత్సరాలకు పైగా సాగిన ఆయన కార్పొరేట్ ప్రయాణంలో జీనియస్ ఆఫ్ ది మిలీనియం లాంటి ఎన్నో అవార్డులు వచ్చాయి. ఆయన రాసిన పుస్తకాలు, ఆయన పేటెంట్ హక్కులు పొందిన విద్యా విధానాలు ప్రపంచవ్యాప్తంగా యూనివర్సిటీల చదువుల్లో భాగంగా ఉన్నాయి.

ప్రపంచ దేశాలకు సలహాదారుగా..

డాక్టర్ నూతన్ నాయుడు కేవలం చదువులకే పరిమితం కాకుండా లండన్, యూరప్‌లోని పెద్ద విద్యాసంస్థల్లో గవర్నర్ సెనేట్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి కి చెందిన సాంకేతిక దౌత్య విభాగాలకు ఎక్స్‌టర్నల్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఎంతోమంది దేశాధినేతలకు, పలు ఆసియా దేశాల ప్రభుత్వాలకు ఆర్థిక, సాంకేతిక విషయాలలో ఆయన విలువైన సలహాలు అందిస్తుంటారు. మన దేశంలో కూడా ఎంతోమంది పేద ప్రజల జీవితాలను మార్చిన అనేక సామాజిక సంక్షేమ పథకాల వెనుక ఆయన మేధస్సు దాగి ఉంది.

మా నాన్నగారే నా స్ఫూర్తి

ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకోవడంపై డాక్టర్ నూతన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. "టెక్నాలజీని, మానవ మేధస్సును సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించడమే నా జీవిత ఆశయం. మా నాన్నగారైన సన్యాసి రావు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సేవ చేయడమే నా జీవితానికి ఉన్న అతిపెద్ద లక్ష్యం" అని ఆయన చెప్పుకొచ్చారు

## వరుస మరణాలతో వణికిపోతున్న గ్రామం.. కీడు పోవాలంటూ ఊరంతా ఏం చేశారో తెలుసా!



పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలో వరుస మరణాలు గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. గత రెండు నెలల వ్యవధిలో వివిధ కారణాలతో దాదాపు 15 మంది మృతి చెందడంతో గ్రామంలో ఏదో అపశకునం జరుగుతోందనే భావన ప్రజల్లో బలపడింది. ఒకరి దశదిన కర్మ పూర్తికాకముందే మరో మరణం చోటుచేసుకోవడం, అదే సమయంలో వర్షాలు కూడా కురవకపోవడంతో గ్రామస్తులు మరింత ఆందోళన చెందుతున్నారు.పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలో వరుస మరణాలు గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. గత రెండు నెలల వ్యవధిలో వివిధ కారణాలతో దాదాపు 15 మంది మృతి చెందడంతో గ్రామంలో ఏదో అపశకునం జరుగుతోందనే భావన ప్రజల్లో బలపడింది. ఒకరి దశదిన కర్మ పూర్తికాకముందే మరో మరణం చోటుచేసుకోవడం, అదే సమయంలో వర్షాలు కూడా కురవకపోవడంతో గ్రామస్తులు మరింత ఆందోళన చెందుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామ పూజారి సూచన మేరకు గ్రామస్థులు ప్రత్యేకంగా వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే ఇళ్లకు తాళాలు వేసి, గ్రామాన్ని పూర్తిగా ఖాళీ చేసి పొలిమేరల వైపు వెళ్లిపోయారు. గ్రామంలో ఎక్కడా పొయ్యి వెలిగించకుండా, దుకాణాలు కూడా మూసివేసి, ఊరంతా ఒకేచోట చేరి వంటలు చేసుకుని వనభోజనాలు నిర్వహించారు.స్థానికుల నమ్మకం ప్రకారం, గ్రామానికి ఏదో కీడు లేదా పీడ పట్టిందని, ఇలా గ్రామాన్ని తాత్కాలికంగా ఖాళీ చేసి ప్రత్యేక పూజలు, వనభోజనాలు నిర్వహిస్తే ఆ దోషం తొలగిపోతుందని భావిస్తున్నారు. సూర్యాస్తమయం అయిన తర్వాతే తిరిగి గ్రామంలోకి అడుగుపెట్టారు. ఇలా చేయడం వల్ల వరుస మరణాలు ఆగిపోతాయని, గ్రామానికి శాంతి చేకూరుతుందని వారు విశ్వసిస్తున్నారు.

అయితే ఆధునిక సాంకేతిక యుగంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాలను ప్రజలు విశ్వసించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో జరిగిన మరణాలకు గల అసలు కారణాలను వైద్యపరంగా, సామాజికంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.గ్రామ ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు అధికారులు స్పందించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## శ్రీశ్రీ రవిశంకర్‌కు ప్రతిష్టాత్మక లక్సెంబర్గ్ శాంతి బహుమతి



ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యం, మానవ విలువల ప్రచారానికి విశేష కృషి చేసిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్‌కు ప్రతిష్టాత్మక లక్సెంబర్గ్ పీస్ ప్రైజ్ దక్కింది. గత 45 సంవత్సరాలుగా 182 దేశాలలో శాంతి స్థాపన, సంఘర్షణల పరిష్కారం, ఒత్తిడి నివారణకు ఆయన చేసిన సేవలను వరల్డ్ పీస్ ఫోరం గుర్తించింది.

ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యం, మానవ విలువల ప్రచారానికి విశేష కృషి చేసిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవి శంకర్‌కు ప్రతిష్టాత్మకమైన లక్సెంబర్గ్ పీస్ ప్రైజ్ దక్కింది. శాంతి కార్యకర్తలు, పండితులు, విధాన రూపకర్తల అంతర్జాతీయ వేదిక అయిన వరల్డ్ పీస్ ఫోరం ఈ అవార్డును ప్రకటించింది. గత 45 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన, సంఘర్షణల పరిష్కారం, మానసిక క్షోభ నివారణ, మానవ విలువల ప్రోత్సాహానికి ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించారు.

182 దేశాల్లో..

ముఖ్యంగా 182 దేశాలలో కోట్లాది మందిని శాంతి దూతలుగా మారేందుకు ప్రేరేపించడం, హింస ప్రభావిత ప్రాంతాల్లో సయోధ్యకు కృషి చేయడం, ఒత్తిడి నివారణ కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలు ఈ పురస్కారానికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీశ్రీ రవిశంకర్.. ప్రపంచంలో నెలకొనే అనేక సంఘర్షణలకు మూల కారణం వ్యక్తుల అంతర్గత అశాంతేనని అన్నారు. సమాజంలో విభేదాలు పెరుగుతున్న ఈ కాలంలో యువత వారధులుగా మారి సంభాషణలను పునరుద్ధరించాలని, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. శాంతి అంటే నిష్క్రియాత్మకత కాదు. అలాగే దూకుడు అంటే ధైర్యం కూడా కాదు. చైతన్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవన విధానమే నిజమైన శాంతికి దారి తీస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

ప్రధాన సమస్యగా ఒత్తిడి..

ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒత్తిడి ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు. ఒత్తిడి లేని మనస్సు, హింస లేని సమాజం శాశ్వత శాంతికి పునాది అని అన్నారు. భద్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, శాంతి నిర్మాణానికి కూడా అంతే స్థాయిలో వనరులు, శ్రద్ధ కేటాయించాలని శ్రీశ్రీ రవి శంకర్ సూచించారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడైన శ్రీశ్రీ రవిశంకర్ ప్రపంచవ్యాప్తంగా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, ఒత్తిడి నివారణ, యువజన సాధికారత రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు వందల మిలియన్ల మంది జీవితాలపై సానుకూల ప్రభావం చూపినట్లు సంస్థ పేర్కొంటోంది. ప్రపంచ శాంతి, సయోధ్య, మానవ గౌరవ పరిరక్షణకు విశేష సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు అందించే లక్సెంబర్గ్ శాంతి బహుమతి, అంతర్జాతీయ స్థాయిలో అత్యంత గౌరవనీయమైన పురస్కారాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ అవార్డు ద్వారా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ చేసిన శాంతి సేవలకు మరోసారి అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

# ఆదివారం 21 జూన్ 2026అంతర్జాతీయ యోగా దినోత్సవం

## - ఆగ్రా కోట, ఫతేపూర్ సిక్రీ, మహతాబ్ బాగ్‌లోకి ఫ్రీ ఎంట్రీ

: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పర్యాటకులకు ప్రత్యేక కానుకగా భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆగ్రాలోని ప్రముఖ చారిత్రక కట్టడాలైన ఆగ్రా కోట, ఫతేపూర్ సిక్రీ, మహతాబ్ బాగ్‌లలో ఉచిత ప్రవేశాన్ని ప్రకటించింది. జూన్ 21న ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సందర్శకులు ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండానే ఈ స్మారకాలను సందర్శించవచ్చు.



మూడు ప్రముఖ స్మారకాల్లో ఫ్రీ ఎంట్రీ

ఏఎస్ఐ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం యోగా దినోత్సవం సందర్భంగా ఈ మూడు చారిత్రక ప్రదేశాల్లో టికెట్ కౌంటర్లు తాత్కాలికంగా మూసివేయనున్నారు. యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, ఎక్కువ మంది కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆగ్రా కోట, ఫతేపూర్ సిక్రీ, మహతాబ్ బాగ్‌లో యోగా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. పర్యాటకులు, స్థానికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని భావిస్తున్నారు.

యోగా ప్రాముఖ్యతను చాటే కార్యక్రమాలు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో, ఈ చారిత్రక కట్టడాల్లో కూడా యోగా సాధన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆగ్రా సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డాక్టర్ స్మితా కుమార్ మాట్లాడుతూ, ప్రాచీన స్మారక చిహ్నాలు, పురావస్తు ప్రాంతాల నిబంధనలు-1959 ప్రకారం జూన్ 21న ఉదయం సూర్యోదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ మూడు స్మారకాల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. యోగా దినోత్సవ కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలు, పురుషులు, పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాల్గొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీంతో యోగా దినోత్సవం రోజున ఆగ్రా కోట, ఫతేపూర్ సిక్రీ, మెహతాబ్ బాగ్‌లలో సందర్శకుల రద్దీ పెరిగే అవకాశం ఉంది.

యోగా సంగం పోర్టల్‌లో 6 లక్షలు సంస్థలు నమోదు

యోగా డే కోసం కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన 'యోగా సంగం' కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. యోగా సంగం పోర్టల్‌లో నమోదు చేసుకున్న సంస్థల సంఖ్య 6 లక్షల మార్క్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున ముందుకు రావడం యోగాపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని ఆయుష్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026లో ప్రధాన ఆకర్షణగా యోగా సంగం కార్యక్రమాన్ని రూపొందించారు. కామన్ యోగా ప్రోటోకాల్ (ఫ్లో) ఆధారంగా దేశవ్యాప్తంగా ఒకే సమయంలో యోగా నిర్వహించడం దీని ప్రధాన లక్ష్యం. ఒకే ప్రదేశంలో నిర్వహించే కార్యక్రమానికి పరిమితం కాకుండా, ప్రతి సంస్థ తమ తమ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వామ్యం కావడానికి ఈ వేదిక అవకాశం కల్పిస్తోంది. యోగా సంగం పోర్టల్‌లో నమోదు చేసుకున్న సంస్థలు తమ ప్రాంతాల్లో పాల్గొనేవారిని సమీకరించి, జూన్ 21న ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి ఒకే సమయంలో యోగా సాధన చేయనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఒకే సమయంలో యోగాభ్యాసం చేసే అరుదైన ఘట్టానికి వేదిక సిద్ధమవుతోంది. యోగా సంగం కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ గ్రూపులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నాయి.

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

భారత్ ప్రతిపాదనతో 2015 జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైంది. ఈ ఏడాది 12వ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది "యోగ ఫర్ హెల్తీ ఏజింగ్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. జీవితంలోని అన్ని దశల్లో ఆరోగ్యవంతమైన, చురుకైన, సంతృప్తికరమైన జీవనానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందనే సందేశాన్ని ఈ థీమ్ ద్వారా ప్రపంచానికి చాటుతున్నారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, జీవన నాణ్యత పెంపులో యోగా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న యోగా సంగం కార్యక్రమం యోగాను మరింత మంది జీవితాల్లో భాగం చేసే దిశగా మరో కీలక అడుగుగా నిలుస్తోంది.

# ప్రపంచం ముందు

## పాక్ పరువు తీస్తున్న 'సొంత రిపోర్టు కార్డ్'!



పాకిస్థాన్‌లో పాలనా వైఫల్యాలు ఇప్పుడు దేశీయ రాజకీయాలకే పరిమితం కావడం లేదు. అవి అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆ దేశ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతున్నాయి. మానవ హక్కులు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థ, అవినీతి నియంత్రణ వంటి అంశాల్లో ఇస్లామాబాద్ తీరుపై సొంత మీడియానే గగ్గోలు పెడుతోంది. ప్రపంచ దేశాలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా అమెరికా, యూరోపియన్ యూనియన్ నుంచి వచ్చిన వ్యాఖ్యలు కూడా ఈ చర్చను మరింత ముందుకు తీసుకెళ్లాయి.'అమెరికా వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం' (యూఎస్‌టీఆర్) తాజా సమీక్షలో వెట్టి చాకిరీని అరికట్టడంలో పాకిస్థాన్ తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. మరోవైపు యూరోపియన్ యూనియన్ మానవ హక్కులు, కార్మిక రక్షణ, పాలనా సంస్కరణల విషయంలో స్పష్టమైన పురోగతి చూపించాలని పాకిస్థాన్‌ను కోరింది.

దేశంలోనే పెరుగుతున్న అసంతృప్తి

ఇటీవలి కాలంలో పాకిస్థాన్ మీడియా కూడా ప్రభుత్వ పనితీరుపై విమర్శనాత్మక కథనాలు ప్రచురిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ, మానవ హక్కులు, కార్మిక హక్కులు ఒత్తిడిలో ఉన్నాయని పలు విశ్లేషణలు చెబుతున్నాయి.

పాలన అనే అంశం రాజకీయ నాయకుల ప్రాధాన్య జాబితాలో ఎప్పుడూ ముందుండలేదని స్థానిక మీడియానే విమర్శిస్తోంది. ప్రభుత్వం సంస్కరణలు, అభివృద్ధి పథకాల గురించి పెద్ద ఎత్తున ప్రకటనలు చేసినా సాధారణ ప్రజల జీవితాల్లో మాత్రం పెద్ద మార్పు కనిపించడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అణచివేత, ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి.

యువతలో పెరుగుతున్న అసహనం

పాకిస్థాన్ జనాభాలో యువతే అత్యధికం. అయితే ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక మందగమనం, రాజకీయ అనిశ్చితి కారణంగా యువతలో అసంతృప్తి పెరుగుతోందని పరిశీలకులు చెబుతున్నారు. తమ సమస్యలను బలంగా వినిపించే రాజకీయ వేదికలు లేకపోవడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

సైన్యం జోక్యంపై ప్రశ్నలు

పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థపై వచ్చిన అనేక నివేదికల్లో మరో అంశం ప్రధానంగా ప్రస్తావనకు వస్తోంది. అదే సైన్యం ప్రభావం. పౌర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ కీలక నిర్ణయాల్లో సైన్యం ప్రభావం అధికంగా ఉంటోందనే విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ పరిస్థితి వల్ల పార్లమెంట్ బలహీనపడిందని, అధికారాలు కొద్దిమందికే కేంద్రీకృతమయ్యాయని, విభిన్న అభిప్రాయాలను అణచివేస్తున్నారని విశ్లేషణలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అవినీతి వల్ల వేల కోట్ల నష్టం

పాకిస్థాన్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో అవినీతి ఒకటి. ప్రతి ఏడాది దేశ జీడీపీలో 5 నుంచి 6.5 శాతం వరకు అవినీతి కారణంగా నష్టపోతున్నట్లు అంచనాలు ఉన్నాయి. డాలర్లలో చూస్తే ఇది 20 నుంచి 26 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ మొత్తాన్ని దేశ ఆరోగ్య రంగ బడ్జెట్‌తో పోలిస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. పాకిస్థాన్ మొత్తం ఆరోగ్య వ్యయం కంటే రెండున్నర రెట్లు ఎక్కువ మొత్తం అవినీతి వల్ల కోల్పోతున్నట్లు అంచనా.

పెట్టుబడులకు దెబ్బ

అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం లేకపోవడం, రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతికి లోనవుతున్న న్యాయ వ్యవస్థ వంటి అంశాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రభుత్వ సేవలు పొందేందుకు సాధారణ ప్రజలు కూడా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారాలు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా కొద్దిమంది రాజకీయ, ఆర్థిక వర్గాల ప్రయోజనాల కోసం వినియోగించబడుతున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రపంచం దృష్టిలో పాకిస్థాన్

మానవ హక్కులు, కార్మిక రక్షణ, న్యాయ వ్యవస్థ పనితీరు వంటి అంశాలు ఇప్పుడు పాకిస్థాన్ వాణిజ్య సంబంధాలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ వంటి కీలక భాగస్వాములు ఈ అంశాలను సీరియస్‌గా తీసుకుంటున్నాయి. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య సంస్కరణలు లేకపోతే పాకిస్థాన్ అంతర్జాతీయంగా మరింత ఒంటరయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దేశంలో అస్థిరత కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

# క్తపు మడుగులో భార్య

## ముస్సోరీలో ఆ రాత్రి..ఏం జరిగింది?

వైజాగ్‌కు చెందిన ఓ జంట.. వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. ఢిల్లీలో ఉంటున్నారు. ఫ్యామిలీ వెకేషన్ కు డెహ్రాడూన్ వెళ్లారు. మంచుకొండల్లో.. రోప్ డైవింగ్ చేస్తూ.. ప్రకృతి అందాలను చూస్తూ ఫుల్‌గా ఎంజాయ్ చేశారు. కట్ చేస్తే నెక్స్ట్ డే మార్నింగ్ అంటే జూన్ 15,సోమవారం భార్య లాడ్జిలో నగ్నంగా రక్తపు మరకలతో పడుంది. జీతానికి జీతం.. అందమైన జీవితం.. ఇంతలోనే ఇలాంటి షాకింగ్ ఇన్సిడెంట్ సంచలనం రేపుతోంది. అసలు ముస్సోరీలో ఏం జరిగింది..? మృతురాలి తల్లిదండ్రులు ఏమంటున్నారు? ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పర్యాటక హిల్ స్టేషన్ ముస్సోరీ లో దారుణ ఉదంతం వెలుగుచూసింది. భర్తతో కలిసి సరదాగా గడిపేందుకు హనీమూన్ కు వెళ్లిన 27 ఏళ్ల తెలుగు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని హోమ్‌స్టే గదిలోనే అనుమానాస్పద స్థితిలో శవమై తేలింది. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం ఏపీలోని విశాఖపట్నంకు చెందిన రాధా గాయత్రి, శ్రీచరణ్‌లకు గత ఏడాది నవంబర్ 8న వివాహం జరిగింది. గాయత్రి గురుగ్రామ్‌లో ఒక ఐటీ సంస్థలో పనిచేస్తూ ఢిల్లీలో ఉంటోంది. ఆమె భర్త శ్రీచరణ్ పుణెలో ఒక ఐటీ సంస్థలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ హనీమూన్‌లో భాగంగా జూన్ 13న ఢిల్లీ నుంచి బయలుదేరి రిషికేశ్‌కు వెళ్లారు. తర్వాత ముస్సోరిలోని టిప్రీధర్ హోం స్టేలో 14వ తేదీ రాత్రి 11.30 గంటలకు దిగారు. తర్వాత ఇద్దరూ మద్యం సేవించి 3.30 గంటలకు పడుకున్నారు. అయితే ఉదయం 7:30 గంటల ప్రాంతంలో రూమ్ సర్వీస్ కు వెళ్లిన సిబ్బంది.. రూమ్ ఓపెన్ చేసి చూడగా అక్కడున్న దృశ్యం చూసి షాక్‌కు గురయ్యారు. గదిలో ఒక మహిళా ముక్కు నుంచి రక్తం కారుతూ, బట్టలు లేకుండా రక్తపు, మూత్రం మడుగులో బెడ్‌పై అచేతనంగా పడుందని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వైద్య సిబ్బందితో హోటల్ కు వచ్చిన పోలీసులు.. గాయత్రి చనిపోయినట్లు నిర్ధారించారు. రూమ్‌లో రెండు మద్యం సీసాలతో పాటు రక్తపు మరకలను పోలీసులు గుర్తించారు. వెంటనే భర్తను అదుపులోకి తీసుకొని విచారించారు. తాను నిద్ర లేచేసరికి భార్య రక్తపు మడుగులో ఉందని తనకు ఏమీ తెలియదన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే, భర్త పొంతనలేని సమాధానాలు చెప్పడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముస్సోరీ స్టేషన్ ఆఫీసర్ (రూరా) దేవేంద్ర చౌహాన్ చెప్పారు. విచారణలో ఆ రాత్రి కాస్త మందు తీసుకుని.. తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో నిద్రపోయినట్లు మృతురాలి భర్త శ్రీచరణ్ పోలీసులకు చెప్పాడు. నిద్రలేచి చూసేసరికి తన భార్య అపస్మారక స్థితిలో ఉందని, ఆమె ముక్కు నుంచి రక్తం కారుతోందని తెలిపాడు. దీంతో ఫోరెన్సిక్ టీమ్ ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించింది. భర్త చెప్పిన వివరాలకు కన్విన్స్ కాని పోలీసులు.. శ్రీచరణ్‌ను రకరకాలుగా ప్రశ్నిస్తున్నారు. కేసును అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని డెహ్రాడూన్‌లోని కరోనేషన్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపారు. ఈ జంటకు వివాహమై కేవలం ఏడు నెలలు మాత్రమే కావడం, మరణం సంభవించిన తీరు అత్యంత భీతిగొలిపేలా ఉండటంతో ఈ కేసుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అతిగా మద్యం సేవించడం వల్ల జరిగిన ప్రమాదమా? లేక దీని వెనుక ఏదైనా పథకం ప్రకారం జరిగిన హత్య లేదా కుట్ర ఉందా? అనే కోణంలో ఉత్తరాఖండ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కేసు తీవ్రత, అనుమానాలను దృష్టిలో ఉంచుకుని, పోస్టుమార్టాన్ని నిపుణులైన వైద్యుల ప్రత్యేక ప్యానెల్‌చే నిర్వహించాలని, ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తిగా వీడియో రికార్డింగ్ (ఎఅఎవశీ =వఞీతీఎఱఅస్త్ర) చేయాలని పోలీసులు ఆసుపత్రి వర్గాలను అభ్యర్థించారు. విహార యాత్రకు వెళ్లిన తమ కూతురు ఇలా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం విశాఖపట్నంలోని వారి కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. రాధా గాయత్రి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె తల్లిదండ్రులు గురువారం విశాఖ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ మణికంఠను కలిసిన తల్లిదండ్రులు సత్యవతి, సుధాకర్‌లు తమకు న్యాయం చేయాలని కోరారు. తర్వాత వారు మాట్లాడుతూ.. మా అమ్మాయిలా ఎవరికీ జరగకూడదు.. అందుకే పోలీసులను ఆశ్రయించామని చెప్పారు. గాయత్రి మొదటి నుంచి విశాఖలో చదువుకుందని, ఎంబీఏలో విజయనగరం మహారాజా కాలేజీ టాపర్‌గా నిలిచిందని తెలిపారు. గతేడాది నవంబరు 8న శ్రీచరణ్‌తో అంగరంగ వైభవంగా పెళ్లి చేశామన్నారు. ముస్సోరీలో ఈనెల 15న మంచంపై గాయత్రి స్పృహ లేకుండా పడిపోయిందని, హార్ట్ బీట్ ఉంది అంటూ అల్లుడు శ్రీచరణ్ ఫోన్ చేశారని చెప్పారు. వెంటనే ముస్సోరీకి వచ్చేయాలంటూ ఫ్లైట్ టికెట్స్ బుక్ చేశాడని తెలిపారు. మేం చేరుకునే సరికి ఘటనా స్థలం అంతా ఖాళీ చేసి డెహ్రాడూన్‌లో పోస్టు మార్టం కూడా పూర్తి చేశారని బోరున విలపించారు. పెళ్లై ఏడు నెలలే అవుతుందని.. శ్రీచరణ్ చిన్న చిన్న విషయాలను కూడా సీరియస్‌గా తీసుకునేవాడని మీడియాకు చెప్పారు. మా అమ్మాయి బ్యాగ్‌లో తనకు తెలియకుండా మా అల్లుడు ట్రాకర్ పెట్టాడని ఫోన్ చేసి చెప్పిందని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసే సమయంలో ఓ గది అద్దెకు తీసుకుని ఉంచారని, ఎవరు ఆ ఇంటికి వెళ్లినా సీసీ ఫుటేజీలు పరిశీలించేవాడని చెప్పుకొచ్చారు. ర్యాపిడోలో వచ్చినా.. ఎవరు బైక్‌పై డ్రాప్ చేశారనేది వాచ్‌మెన్‌తో ఆరా తీసేవాడని అన్నారు. అంత అనుమానం ఉన్నప్పుడు అసలు పెళ్లెందుకు చేసుకోవాలని గాయత్రి తల్లిదండ్రులు ప్రశ్నించారు. జూన్ 17న గాయత్రి విశాఖ రావాల్సి ఉందని, 20వ తేదీ ఇంట్లో ఓ వేడుక ఉందన్నారు. ఆ ఏర్పాట్లన్నీ కూడా మా అమ్మాయే ప్లాన్ చేసింది' అని తండ్రి సుధాకర్ తెలిపారు. అదేవిధంగా 'గాయత్రి ఫోన్ కాల్ కంటే ఎక్కువగా వీడియో కాల్ చేసి మాట్లాడేదని, నన్ను చూడకుండా ఒక్క క్షణం ఉండదని తల్లి చెప్పింది. 13వ తేదీ తెల్లవారుజామున వీడియో కాల్ చేసి మాట్లాడిందని తెలిపింది. అత్త, మామ అందరం కలిసి వెళ్దాం అనుకున్నాం కానీ, కుదరక తను, భర్త ఇద్దరే వెళుతున్నారని చెప్పిందన్నారు.. హరిద్వార్, రిషికేశ్‌కు కూడా వెళుతున్నట్లు తెలిపిందన్నారు. భర్తతో వెళ్లిందని ధైర్యంగా ఉన్నాం కానీ ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 14వ తేదీ ధరించిన డ్రెస్ చూపించడానికి వీడియోకాల్ చేసిందని.. ఆ రాత్రి ఏం జరిగిందో తెలియదన్నారు. పెళ్లైన రెండు నెలలకే జనవరి 7వ తేదీ ఆఫీసు బ్యాగ్ లో అల్లుడు ట్రాకర్ పెట్టాడని చెప్పి గాయత్రి తీవ్రండా బాధపడిందని తల్లి సత్యవతి కన్నీరుమున్నీరయ్యారు.

# ఫిన్‌లాండ్‌లో తెలుగు విద్యార్థి అదృశ్యం..

## కేంద్రానికి హైకోర్టు నోటీసులు

**ఫిన్‌లాండ్‌లో 45 రోజులుగా కనిపించని హైదరాబాద్ విద్యార్థి మణిదీప్ రెడ్డి**

**కొడుకు ఆచూకీ కోసం హైకోర్టును ఆశ్రయించిన తల్లిదండ్రులు**

**కేంద్ర ప్రభుత్వం, ఎంబసీ వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటీసులు**

**మే 5న తల్లితో చివరిసారిగా మాట్లాడిన మణిదీప్**

**ఫిన్‌లాండ్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపిన కేంద్రం**



హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి ఫిన్‌లాండ్‌లో గత 45 రోజులుగా కనిపించకుండా పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. హయత్‌నగర్‌కు చెందిన గుజ్జ మణిదీప్ రెడ్డి (18) అదృశ్యంపై అతని తల్లిదండ్రులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, విద్యార్థి ఆచూకీని కనిపెట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై నివేదిక సమర్పించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.మణిదీప్ రెడ్డి 2025 మార్చిలో ఫిన్‌లాండ్‌లోని లాప్టి నగరంలో ఉన్న లూట్ యూనివర్సిటీలో బీటెక్ కోర్సులో చేరాడు. మే 5వ తేదీన అతడు తన తల్లితో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడాడు. తాను ఒక బేకరీలో ఉన్నానని, రూంకి తిరిగి వెళతానని చెబుతూనే, డబ్బులు కావాలని కోరాడు. అయితే, ఆ తర్వాత నుంచి మణిదీప్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.మణిదీప్ ఆచూకీ కోసం అతడి స్నేహితులు, రూమ్‌మేట్స్, యూనివర్సిటీ అధికారులను సంప్రదించినా ఎటువంటి ఫలితం లభించలేదు. హెల్సింకిలోని భారత రాయబార కార్యాలయం, స్థానిక అధికారులు స్పందించడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ మణిదీప్ తల్లిదండ్రులు గుజ్జ మరనాత, ముత్యం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై జూన్ 18న జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ జరిపారు. కేంద్ర ప్రభుత్వం, ఫిన్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం, తెలంగాణ పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ, కేసు దర్యాప్తు పురోగతిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం తదుపరి విచారణను జూన్ 24కు వాయిదా వేశారు. ఫిన్‌లాండ్‌లో ఇప్పటికే మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. తమ కుమారుడిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైల్వే ట్రాక్ మధ్యలో కంకర ఎందుకు ఉంటుందో తెలుసా? ఈ ఇంజినీరింగ్ సీక్రెట్ తెలిస్తే అవాక్కే..



రైల్వే ట్రాక్‌లపై పారేసినట్లు కనిపించే ఈ కంకర రాళ్లను కేవలం టైంపాస్ కోసం వేయలేదు. భారీ బరువుతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రైలు ప్రయాణాన్ని అత్యంత సురక్షితంగా మార్చే ఒక షాకింగ్ ఇంజనీరింగ్ సీక్రెట్ ఈ చిన్న రాళ్ల వెనుక దాగి ఉంది. దీన్ని గురించి చాలా మందికి తెలియవు.మన దేశంలో రైళ్లు ప్రతిరోజూ లక్షలాది మందిని తమ గమ్యస్థానాలకు చేర్చుతాయి. రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా రైల్వే స్టేషన్లలో నిలబడినప్పుడు పట్టాల కింద, ఇరుపక్కలా చిన్న చిన్న కంకర రాళ్లు కుప్పలుగా పోసి ఉండటాన్ని మనమందరం చూసే ఉంటాం. చాలా మంది ఇవి కేవలం దుమ్ము లేవకుండా ఉండటానికో లేదా పట్టాల కింద పోసిన సాధారణ రాళ్లో అనుకుంటారు. కానీ ఒక సాధారణ రైలు వందల నుండి వేల టన్నుల బరువు ఉంటుంది. అంతటి భారీ భారంతో గంటకు 100 కిలోమీటర్లకు పైగా వేగంతో దూసుకెళ్లే రైలు ప్రయాణాన్ని అత్యంత సురక్షితంగా మార్చే అద్భుతమైన ఇంజినీరింగ్ రహస్యం ఈ రాళ్ల వెనుక దాగి ఉంది. రైల్వే సాంకేతిక పరిభాషలో ఈ కంకర రాళ్లను ట్రాక్ బ్యాలస్ట్ అని పిలుస్తారు. సాధారణంగా ఒక రైలు ఇంజన్, దాని వెనుక ఉండే కోచ్‌ల బరువు కలిపితే వందల టన్నులు ఉంటుంది. రైలు పట్టాలపై నుండి వెళ్లేటప్పుడు ఆ భారీ ఒత్తిడి మొత్తం కేవలం ఆ రెండు ఇనుప పట్టీలపైనే పడుతుంది. ఆ ఒత్తిడి నేరుగా భూమిపై పడితే, నేల కుంగిపోవడం లేదా పట్టాలు పూర్తిగా వంగిపోవడం జరుగుతుంది. పట్టాల కింద నిలువుగా ఉండే చెక్క లేదా కాంక్రీట్ దిమ్మెలను స్లీపర్స్ అంటారు. ఈ స్లీపర్స్ కింద ఉండే కంకర రాళ్లు, రైలు సృష్టించే ఆ భారీ బరువు, ఒత్తిడిని కేవలం ఒకే చోట పడకుండా, ట్రాక్ మొత్తం సమానంగా పంపిణీ చేసి భూమికి అందిస్తాయి. దీనివల్ల ఎంతటి భారీ గూడ్స్ రైలు వెళ్లినా ట్రాక్ స్థిరంగా ఉంటుంది.

పట్టాలు జరగకుండా నిరోధించడం

రైళ్లు వాటిపై నుండి అత్యంత వేగంతో వెళ్లినప్పుడు తీవ్రమైన కంపనాలు, శబ్దం వస్తాయి. రైలు వెళ్లే వేగానికి, ఆ వైబ్రేషన్స్ కారణంగా పట్టాలు ఇటు అటు కదలిపోయే ప్రమాదం ఉంది. అలా కదలకుండా, పట్టాలను పట్టి ఉంచే కాంక్రీట్ స్లీపర్స్ జరిగిపోకుండా ఈ రాళ్లు ఇరుపక్కలా గట్టిగా నొక్కి పట్టి ఉంచుతాయి. ఈ కంకర రాళ్లు ఒక బలమైన పునాదిలా పనిచేస్తాయి. ఒకవేళ ఇక్కడ రాళ్లు లేకపోతే, రైలు వెళ్లే వేగానికి పట్టాల మధ్య దూరం మారిపోయి లేదా పట్టాలు పక్కకు జరిగిపోయి భారీ రైలు ప్రమాదాలు జరుగుతాయి. అదేవిధంగా ఎక్కువ ఎండలకు ఇనుము వ్యాకోచిస్తుంది. చలికి ఇనుము సంకోచిస్తుంది. అటువంటి సమయాల్లో పట్టాలు శాశ్వతంగా దెబ్బతినకుండా, వాటి స్థానం నుండి జరగకుండా నిరోధించడానికి ఈ రాళ్లు ఒక కుషన్ లాగా, స్ప్రింగ్ లాగా పనిచేస్తూ సహాయపడతాయి. ఇవి పట్టాల మధ్య ఉండే ఒత్తిడిని నియంత్రిస్తాయి.

పదునైన రాళ్లనే ఎందుకు వాడతారు?

రైల్వే ట్రాక్‌లపై వాడే రాళ్లు నదుల్లో లేదా చెరువుల్లో దొరికే గుండ్రని, నునుపైన రాళ్లలా ఉండవు. ఇవి చాలా పదునుగా, పగిలిన కోణాల రూపంలో ఉంటాయి. దీని వెనుక ఒక బలమైన ఇంజనీరింగ్ కారణం ఉంది. ఒకవేళ ట్రాక్‌పై గుండ్రని రాళ్లు వేస్తే, రైలు వెళ్లేటప్పుడు వచ్చే ఒత్తిడికి అవి ఒకదానిపై ఒకటి జారిపోయి పక్కకు తప్పుకుంటాయి. అదే పదునైన కంకర రాళ్లు అయితే ఒకదానికొకటి ఇంటర్‌లాక్ అయిపోతాయి. అంటే ఒక రాతి పదునైన కోణం మరో రాతితో గట్టిగా ముడుచుకుపోతుంది. దీనివల్ల రైలు ఎంత వేగంతో వెళ్లినా ఆ రాళ్లు అస్సలు కదలవు.

అద్భుతమైన సహజ డ్రైనేజీ వ్యవస్థ

వర్షాకాలంలో రైల్వే ట్రాక్‌లపై నీరు నిలిచిపోతే కింద ఉన్న మట్టి లూజ్ అయిపోతుంది. మట్టి బలహీనపడితే రైలు వెళ్లేటప్పుడు పట్టాలు కుంగిపోతాయి. కానీ ఈ కంకర రాళ్ల నిర్మాణం వల్ల వర్షం ఎంత దంచికొట్టినా, ఆ నీరు ఏమాత్రం ట్రాక్‌పై ఆగకుండా వెంటనే రాళ్ల సందుల గుండా కిందకి ప్రవహించి పక్కకు వెళ్లిపోతుంది. దీనివల్ల ట్రాక్ ఎప్పుడూ పొడిగా, బలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ రాళ్ల వల్ల ట్రాక్‌ల మధ్య ఎలాంటి మొక్కలు పెరగవు.

పట్టాల కింద ఈ రాళ్లు లేకపోతే ఏం జరుగుతుంది?

ప్రస్తుతం కొన్ని మెట్రో రైలు మార్గాల్లో లేదా ఆధునిక బ్రిడ్జిలపై రాళ్లు లేని ట్రాక్‌లను మనం చూస్తున్నాం. కానీ అక్కడ రాళ్లకు బదులుగా భారీ కాంక్రీట్ బెడ్‌లను నిర్మిస్తారు, అది చాలా ఖర్చుతో కూడుకున్న పని. సాధారణ రైల్వే లైన్లలో కంకర రాళ్లు లేకపోతే.. కేవలం కొద్దిరోజుల్లోనే రైళ్ల బరువుకు పట్టాలు భూమిలోకి కుంగిపోతాయి, కలుపు మొక్కలతో ట్రాక్ నిండిపోతుంది. వర్షం వస్తే బురదమయంగా మారి రైల్వే వ్యవస్థే పూర్తిగా స్తంభించిపోతుంది.

# పిల్లలకు ఏ వయసు వరకు ట్రైన్‌లో టికెట్ అవసరం లేదు.. రైలు ఎక్కేముందు ఈ విషయాలు తెలుసుకోండి..





ఫ్యామిలీతో ఏదైనా ట్రిప్ ప్లాన్ చేసినా చాలామంది మొదటి ఆప్షన్‌గా ఎంచుకునేది రైలు ప్రయాణాన్నే. పెద్దవాళ్ల టికెట్ల విషయంలో ఎలాంటి డౌట్స్ ఉండవు కానీ.. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే మాత్రం ఏ వయసు వరకు టికెట్ తీసుకోనక్కర్లేదు? 4 ఏళ్ల పిల్లలకు హాఫ్ టికెట్ సరిపోతుందా? అనే డౌట్స్ చాలామందిలో ఉంటాయి. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..మన దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వే. రోజూ కోట్ల మందిని రైళ్లు గమ్యస్థానాలకు చేరుస్తాయి. నిత్యం రద్దీగా ఉండే రైళ్లలో పండగలు వస్తే మామూలుగా ఉండదు. దేశంలో ఎక్కడికైన కనెక్టివిటీ, తక్కువ ఛార్జీలు ఉండడమే దీనికి కారణం. పెద్దవారికి టికెట్ బుక్ చేయడంపై అందరికీ అవగాహన ఉంటుంది కానీ చిన్న పిల్లలతో ప్రయాణించేటప్పుడు టికెట్ తీసుకోవాలా? వద్దా? ఎంత వయసు వారికి ఉచితం? అనే విషయాలపై చాలామందికి ఎప్పుడూ గందరగోళం ఉంటుంది. ముఖ్యంగా 3 లేదా 4 ఏళ్ల పిల్లలు ఉన్నప్పుడు విడిగా టికెట్ అవసరమా? రైల్వే నిబంధనలు ఏం చెబుతున్నాయి? అనే విషయాలు అందరూ తెలుసుకోవాలి.

5 ఏళ్ల లోపు పిల్లలకు ఉచితమేనా?

భారతీయ రైల్వే నిబంధనల ప్రకారం.. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రైలు ప్రయాణం పూర్తిగా ఉచితం. వారికి ఎలాంటి విడిగా టికెట్ కొనాల్సిన అవసరం లేదు. అయితే వారికి విడిగా సీటు లేదా బెర్త్ కేటాయించబడదు. వారు తమ తల్లిదండ్రులతో కలిసి ఒకే సీటులో ప్రయాణించాల్సి ఉంటుంది. ఒకవేళ సుదీర్ఘ ప్రయాణం కారణంగా పిల్లల కంఫర్ట్ కోసం విడిగా ప్రత్యేక సీటు కావాలని తల్లిదండ్రులు భావిస్తే, బుకింగ్ సమయంలో ఆప్షన్ ఎంచుకోవచ్చు. కానీ అలా విడిగా సీటు తీసుకుంటే మాత్రం సదరు చిన్నారికి పూర్తి టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది.

5 నుండి 12 ఏళ్ల పిల్లలకు రెండు ఆప్షన్లు..

5 నుండి 12 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలతో ప్రయాణించేటప్పుడు రైల్వే ప్రయాణికులకు రెండు రకాల ఎంపికలను ఇస్తుంది.

ఆప్షన్ 1: ఒకవేళ మీరు మీ పిల్లల కోసం విడిగా ఎలాంటి బెర్త్ లేదా సీటు తీసుకోకుండా, మీ సీట్లోనే సర్దుకుపోతాము అనుకుంటే.. టికెట్ బుకింగ్ సమయంలో చీూదీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఈ సందర్భంలో సగం టికెట్ ధర మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

ఆప్షన్ 2: ప్రయాణం ప్రశాంతంగా, సౌకర్యవంతంగా సాగడం కోసం పిల్లల పేరిట కన్ఫర్మ్ సీటు లేదా బెర్త్ కావాలనుకుంటే.. హాఫ్ టికెట్ రూల్ వర్తించదు. పెద్దవారితో సమానంగా పూర్తి టికెట్ ధరను చెల్లించి సీటు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవడం మర్చిపోవద్దు.

రైలులో ప్రయాణించేటప్పుడు పిల్లల వయస్సుకు సంబంధించిన వివాదాలు రాకుండా ఉండటానికి, మీ వెంట సరైన గుర్తింపు కార్డులను ఉంచుకోవడం చాలా ముఖ్యం. టీటీఈ టికెట్లను తనిఖీ చేసే సమయంలో పిల్లల ఖచ్చితమైన వయసును నిరూపించడానికి వీలుగా బర్త్ సర్టిఫికేట్ లేదా వయస్సు వివరాలు ఉన్న ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట ఉంచుకోవడం మంచిది. దీనివల్ల ఎలాంటి అనవసర ఇబ్బందులు లేకుండా ప్రయాణాన్ని ఎంజాయ్ చేయవచ్చు.

# యూత్ పార్లమెంట్‌లో తెలుగు వెలుగు..
# ప్రపంచ వేదికపై వైజాగ్ అమ్మాయి సత్తా






యూత్ పార్లమెంట్‌లో తెలుగు వెలుగు.. ప్రపంచ వేదికపై వైజాగ్ అమ్మాయి సత్తా

ఖుశ్రీఖంష్టు చీఖఅఎబ రాబఎఎవం హ్శీతీఎ: 'కలలు కనాలి... ఆ కలలను సాకారం చేసుకోవాలి.. అప్పటివరకు శ్రమించాలి..' ఇది మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పిన మాట. ఆ మాటలను జీవిత బాటలుగా మార్చుకొని ప్రపంచ వేదికపై మెరిసింది ఓ యువతి. విశాఖలో పుట్టి... అతి చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అందరి మన్ననలు అందుకుంటుంది. యువత ఆశయాలకు ప్రతినిధిగా నిలుస్తూ యూకే యూత్ పార్లమెంట్ సభ్యులుగా గుర్తింపు పొందింది. ఇంతకీ అంతర్జాతీయ విశాఖకు చెందిన కలశనాయుడు చిన్నతనం నుంచి ఏదో సాధించాలనే తపన. అందరికంటే కాస్త భిన్నంగా ఆమె ఆలోచన. నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు. సేవా కార్యక్రమాల్లో ముందున్నారు. విద్యలో సరికొత్త ప్రమాణాలు అంతర్జాతీయ వేదికలపై భారతీయ ప్రతిభకు గుర్తింపు తెచ్చేలా శ్రమించారు. భవిష్యత్తులకు ఆదర్శంగా నిలిచే యువశక్తిగా ఎదిగారు ఆమె. నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.చిన్ననాటి నుంచే సమాజం పట్ల బాధ్యత, విద్య పట్ల ఆసక్తి, నాయకత్వ లక్షణాల పట్ల మక్కువ ఆమెను ఇతరుల కంటే భిన్నంగా సమాజంలో నిలబెట్టాయి. విశాఖ కు చెందిన కలశనాయుడు.. విభిన్న రంగాల్లో ఆమె ప్రతిభ గుర్తింపు ఆమె స్వస్థలం నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. విశాఖ సంస్కృతి, భారతీయ విలువలు, ప్రపంచ దృక్పథం అనే మూడు అంశాలను సమన్వయం చేసుకుంటూ.. ఆమె పురోగతి సాధించి యువతకు ఇన్స్పిరేషన్ గా నిలిచారు. సాధారణ కుటుంబం నుంచి.. ప్రపంచ గుర్తింపు పొందిన వెనుక ఆమె కృషి, అంకిత భావం, పట్టుదల తోనే సాధ్యమయ్యాయి. ఆమెను యూకే యూత్ పార్లమెంట్లో.. సభ్యురాలిగా గుర్తింపు దక్కింది.

కలశ నాయుడు చిన్ననాటి నుంచి సమాజం కోసం పరితపించింది. కలశ నాయుడు ఆగస్టు 13, 2013 పుట్టి.. తనకు సమాన వయసులో ఉండే పసిపిల్లలు పలక, బలపం పట్టుకోవల్సిన చేతులు పని ముట్లను పట్టుకోవడాన్ని చూసి తల్లడిల్లి పోయింది. తన వంతు సేవ చేయాలని ధాతృత్వాన్ని చాటుకుంది. అలా కష్టపడుతున్న చిన్నారులకు పలకలు, బలపాలు, చాక్లెట్లు, పెన్సిళ్లు, నోట్ బుక్□లు, ఆట బొమ్మలు అందించింది. వీటితో పాటు వెల కట్టలేనంత ప్రేమను పంచింది. దీంతో ఈమె సేవాభావాన్ని గుర్తించిన యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ 11 ఏళ్ల సమయంలో డాక్టరేట్□ను ప్రదానం చేసింది. లండన్ పార్లమెంటు భవనంలో.. చిన్నారి కలశ నాయుడు 'ప్రపంచవ్యాప్తంగా అతిచిన్న వయసులోనే డాక్టరేట్ బిరుదును పొందిన తొలి చిన్నారిగా రికార్డుకు ఎక్కింది. బ్రిటిష్ పార్లమెంట్, గౌరవ పార్లమెంటు సభ్యులు, గ్రేట్ బ్రిటన్□లోని ఇండియన్ హైకమీషనర్□తోపాటు అనేకమంది ప్రముఖులను ఉద్దేశించి చిన్నారి కలశ రెండు నిమిషాల పాటు అద్భుతంగా ప్రసంగించింది.

విద్యా, విజ్ఞానం, సామాజిక సేవ, నాయకత్వం అనే నాలుగు రంగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు కలసానాయుడు. యువత కేవలం భవిష్యత్ నాయకులు మాత్రమే కాదు ప్రస్తుత సమాజ మార్పులో కూడా కీలక భాగస్వాములను ఆమె నిరూపిస్తున్నారు. ఆమె కార్యాచరణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూౌ ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ప్రేరణ కల్పిస్తుంది. అతి చిన్న వయసులోనే గ్లోబల్ గా వివిధ దేశాల యువ నాయకులతో కలిసి పని చేసిన ఆమౌ విద్య, ఉపాధి, మానసిక ఆరోగ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు.

యూకే యూత్ పార్లమెంట్లో యువ తెలుగు వెలుగు ప్రస్థానం..

ప్రజాస్వామ్య వ్యవస్థలో యువతకు ప్రధానం కల్పించే ప్రతిష్టాత్మక వేదికలో యూకే యూత్ పార్లమెంట్ ఒకటి. అటువంటి వేదికల్లో సభ్యులుగా నిలవడం డాక్టర్ కలశానాయుడు ప్రతిభకు నిదర్శనం. యువత సమస్యలు విద్య ఉపాధి సామాజిక న్యాయం మానసిక ఆరోగ్యం సమాన అవకాశాలు వంటి అంశాలపై యువత అభిప్రాయాన్ని ప్రభుత్వానికి చేరవేసే బాధ్యతను ఆమె సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా వివిధ నేపథ్యాల నుంచి వచ్చిన యువ నాయకులతో కలిసి పనిచేసి అంతర్జాతీయ స్థాయిలో చర్చల్లో కలవడం ఆమె నాయకత్వ పరిధిని మరింత విస్తరించింది. యువత స్వరాన్ని అధికారిక వేదికల వరకు తీసుకెళ్లగల సామర్థ్యం కలిగిన కలశానాయుడు గుర్తింపు పొందడం తెలుగు యువతకు గర్వకారణం.

సామాజిక సేవను లక్ష్యంగా ఎంచుకున్న కలశనాయుడు సేవా భవాని చిన్నప్పటి నుంచి అలవర్చుకున్నారు. ఆమె సేవాభావాన్ని చూసి పేరెంట్స్ కూడా ప్రోత్సహించారు యువత అభివృద్ధి మహిళా సాధికారత విద్య అవకాశాల విస్తరణ సామాజిక చైతన్యం వంటి అంశాల్లో ఆమె నిరంతరం పనిచేస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పన , యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంచడం వంటి కార్యక్రమాల ద్వారా ఆమె సేవా భావాన్ని మరింత చాటుకుంటున్నారు. సమాజ సమస్యలను కేవలం చర్చించడమే కాకుండా వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆమె నమ్మకం. అందుకే కలశానాయుడు కార్యక్రమాలు యువతలో సానుకూల మార్పుకు దారితీస్తున్నాయి.

యూకే యూత్ పార్లమెంట్ అంటే..

యువత గొంతుకకు ప్రజాస్వామ్యంలో ప్రాధాన్యత కల్పించాలని లక్ష్యంతో ఏర్పడిన ప్రతిష్టాత్మక వేదిక యూకే యూత్ పార్లమెంట్. బ్రిటన్ లోని యువత ఆలోచనలు సమస్యలు ఆశయాలు అభిప్రాయాలను ప్రభుత్వానికి పార్లమెంటుకు చేరవేసే ప్రజాస్వామ్య సంస్థగా యూకే యూత్ పార్లమెంట్ గుర్తింపు పొందింది. 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసు మధ్య గల యువతకు ప్రాతినిధ్యం కల్పిస్తూ.. వారి సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను సూచించే వేదికగా ఈ యూకే యూత్ పార్లమెంట్ పనిచేస్తుంది. యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం సామాజిక బాధ్యత పెంచడం ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగహన కల్పించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు.

యూకే యూత్ పార్లమెంటుకు చెందిన సభ్యులు ప్రపంచ దేశాల నుంచి ఎన్నికవుతారు. వారిలో ఒకరు విశాఖకు చెందిన కలశనాయుడు. వీరు ఏడాది పొడవునా తమ ప్రాంతాల్లో యువత సమస్యలపై పనిచేస్తూనే జాతీయస్థాయి సమావేశంలో పాల్గొంటారు. లండన్ లోని బ్రిటిష్ పార్లమెంటు భవన సముద్రంలో ప్రత్యేక సమావేశంలో నిర్వహించడం ఈ సంస్థకు అత్యంత గౌరవప్రదమైన అంశంగా భావిస్తారు. సాధారణంగా దేశ భవిష్యత్తు విధానాలకు సంబంధించిన అంశాలపై చర్చలు ఓటింగ్ తీర్మానాలు ఈ సమావేశాల్లో జరుగుతాయి.

వాస్తవానికి యువత అభిప్రాయాలకు మరింత ప్రధాని కల్పించాలని ఉద్దేశంతో 1999లో యూకే యూత్ పార్లమెంటు స్థాపించారు. ప్రారంభ దశలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సంస్థ.. కార్యక్రమంలో బ్రిటన్ లోని అత్యంత ప్రభావంతమైన యువజన ప్రజాస్వామ్య వేదికగా జరిగింది. రెండు దశాబ్దులకు పైగా కొనసాగుతున్న ఈ సంస్థ వేలాది మంది యువ నాయకులను తీర్చిదిద్దింది. బ్రిటన్ రాజకీయ సామాజిక రంగంలో కీలక స్థానాల్లో ఉన్న పలువురు వ్యక్తులు తమ ప్రజా జీవితాన్ని యూకే యూత్ పార్లమెంట్ నుంచే ప్రారంభించారు.

ఎందుకు ఏర్పాటయిందంటే..

యువత ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి చేరవని అభిప్రాయం నుంచి ఈ సంస్థ ఆవిర్భవించింది. ఉపాధి అవకాశాలు, విద్యా విధానాలు, వాతావరణ మార్పులు, మానసిక ఆరోగ్యం, యువత సంక్షేమం, డిజిటల్ భద్రత, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువత అభిప్రాయాలను నేరుగా పాలకులకు చేరవేరాలని ఉద్దేశంతో దీన్ని ఏర్పాటు చేశారు. యువత కేవలం భవిష్యత్తు పౌరులు మాత్రమే కాకుండా నేటి సమాజ నిర్మాణంలో భాగస్వాములనే భావనకు ఈ వేదిక పనిచేస్తుంది. యూకే యూత్ పార్లమెంట్ సభ్యుల ఎంపిక పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతుంది. వివిధ ప్రాంతాల్లో అర్హులైన యువత ఎన్నికల్లో పోటీ చేస్తారు. అదే ప్రాంతానికి చెందిన యువ ఓటర్లు తమ ప్రతినిధిని ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారిని మెంబర్స్ ఆఫ్ యూకే యూత్ పార్లమెంట్ ఉ ఎం వై పి లుగా పిలుస్తారు. ఎన్నికైన సభ్యులు తమ ప్రాంత యువత సమస్యలను గుర్తించి వాటిని జాతీయస్థాయిలో ప్రస్తావిస్తారు. ఈ విధానం ద్వారా యువతకు చిన్న వయసులోనే ప్రజాస్వామ్య ప్రక్రియలపై అవగాహన పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి.

నేటి ప్రపంచంలో ఒక దేశానికే పరిమితమైన ఆలోచనలు సరిపోవు. ప్రపంచ సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారంలో భాగస్వామ్యం కావాల్సిన అవసరముంది. డాక్టర్ కలశానాయుడు ఈ భావనకు ప్రతిరూపం. ప్రపంచ పౌరసత్వం అంటే కేవలం విదేశాలలో నివాసం కాదు ప్రపంచ శ్రేయస్సు కోసం ఆలోచించడం, వివిధ సంస్కృతులను గౌరవించడం, మానవతా విలువలను కాపాడడం ఈ లక్షణాలను కార్యచరణ చేసుకుంటూ కొత్త తరానికి ఆమె దిసైనిర్దేశం చేస్తున్నారు. ప్రపంచ వేదికలపై భారతీయ యువత సామర్థ్యాన్ని చాటుతోనే ప్రపంచ సమస్యల పరిష్కార లో భాగస్వామ్యం కావాలని యువతను ప్రోత్సహిస్తున్నారు. విద్య అనేది కేవలం వ్యక్తిగత పురోగతిగా కాదు సమాజ మార్పునకు కూడా శక్తివంతమైన సాధనం. ఈ సత్యాన్ని డాక్టర్ కలశానాయుడు నిరూపిస్తున్నారు. విజ్ఞానాన్ని సేవతో మేళవించిన ఆమె నాయకత్వం కలస నాయకుడికి ప్రపంచ వేదికపై ప్రత్యేకంగా నిలబెడుతుంది.

# యోగాంధ్ర సంబరం.. సీఎం చంద్రబాబుతో కలిసి బాబా రాందేవ్ యోగాసనాలు.. కోటి మందితో రికార్డు లక్ష్యం!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ హాజరుకానున్నారు. ఈ నెల 20న ఉండవల్లి గుహల వద్ద సీఎం చంద్రబాబుతో కలిసి ఆయన ప్రత్యేక యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. జూన్ 21న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి వేడుకలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 33 వేల కేంద్రాల్ల దాదాపు కోటి మందితో యోగా చేయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

యోగాను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈసారి యోగాంధ్ర కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా యోగా గురువు బాబా రాందేవ్ రానున్నారు. శుక్రవారం విజయవాడ చేరుకోనున్న ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై యోగా ప్రచారం, ప్రజారోగ్య కార్యక్రమాలపై చర్చించనున్నారు. అనంతరం మంతెన ఆశ్రమంలో బస చేయనున్నారు.

ఉండవల్లి గుహల వద్ద యోగా సందడి

ఈ నెల 20న ఉండవల్లి గుహల వద్ద నిర్వహించే ప్రత్యేక యోగా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రాందేవ్ కలిసి పాల్గొననున్నారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఉండవల్లి గుహల వేదికగా యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది. కార్యక్రమం అనంతరం సీఎం చిలకలూరిపేట పర్యటనకు వెళ్లనున్నారు.

విజయవాడలో రాష్ట్రస్థాయి యోగా వేడుకలు

21వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి యోగా వేడుకలు జరగనున్నాయి. ఐదు వేల నుంచి ఆరు వేల మంది ఒకేసారి యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం కారణంగా ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయంగా అంబేద్కర్ కళావేదికలో కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 33 వేల కేంద్రాల్లో యోగా డే నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 2 లక్షల 60 వేల మందికి పైగా యోగా ట్రైనర్లను సిద్ధం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. యోగా డేలో పాల్గొనేందుకు కోటికి పైగా మంది నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, పట్టణాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా యోగా పట్ల ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టారు.

ఇంటింటికీ యోగౌప్రజారోగ్యానికి కొత్త దిశ

సంజీవని కార్యక్రమంతో యోగాను అనుసంధానం చేసి ప్రజారోగ్యానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక థెరప్యూటిక్ యోగా కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. యోగాను ఏడాది పొడవునా కొనసాగించేలా "ఇంటింటికీ యోగా" పేరుతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. యోగా మాస్టర్ ట్రైనర్లకు వచ్చే ఏడాది ప్రత్యేక పురస్కారాలు అందించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.



# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# వ్యాపారం

## మీ భార్య పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో రూ. 2 లక్షలు జమ చేస్తే.. 2 ఏళ్ల తర్వాత చేతికి ఎంత డబ్బు వస్తుందంటే!



### పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ వడ్డీ రేట్ల పూర్తి లెక్కలు ఇవే!

ప్రస్తుత కాలంలో మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఎన్నో రకాల కొత్త మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ, తాము కష్టపడి సంపాదించిన డబ్బుపై ఎలాంటి నష్టం (రిస్క్) లేకుండా స్థిరమైన లాభం పొందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పొదుపు పథకాలు అత్యంత సురక్షితమైనవిగా నిలుస్తాయి. సాధారణంగా పెట్టుబడి అనగానే అందరికీ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) గుర్తుకువస్తుంది. కానీ, బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తూ, 100% పెట్టుబడి భద్రతనిచ్చే 'పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ ప్లాన్' (ూూ) ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది.సాధారణంగా బ్యాంకులు సాధారణ పౌరుల కంటే సీనియర్ సిటిజన్లకు (వయోవృద్ధులకు) కొంచెం ఎక్కువ వడ్డీ రేట్లను ఇస్తుంటాయి. కానీ పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ (ూఙ) పథకంలో వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ ఒకే రకమైన అత్యధిక వడ్డీ రేట్లను అందిస్తున్నారు. ఈ పథకం కింద వినియోగదారులు తమ వీలును బట్టి 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు లేదా 5 సంవత్సరాల కాలపరిమితితో ఖాతాను సులభంగా తెరవవచ్చు. షేర్ మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే మీ డబ్బుకు పూర్తి గ్యారెంటీ ఇస్తుంది.

ఎంత డబ్బుతో ఖాతా తెరవవచ్చు? ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి పెద్ద మొత్తంలో డబ్బు ఉండాల్సిన అవసరం లేదు. కేవలం కనీస మొత్తంగా రూ. 1,000 చెల్లించి మీకు సమీపంలో ఉన్న పోస్ట్ ఆఫీసులో ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. ఇందులో గరిష్ట పెట్టుబడిపై ఎలాంటి పరిమితి లేదు. మీ వద్ద ఉన్న ఎంత మొత్తాన్నైనా ఈ పథకంలో సురక్షితంగా డిపాజిట్ చేసుకోవచ్చు.


ప్రస్తుత వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి?

1 సంవత్సరం డిపాజిట్‌పై: 6.9% వడ్డీ
2 సంవత్సరాల డిపాజిట్‌పై: 7.0% వడ్డీ
3 సంవత్సరాల డిపాజిట్‌పై: 7.1% వడ్డీ
5 సంవత్సరాల డిపాజిట్‌పై: 7.5% వడ్డీ

రూ. 2 లక్షల పెట్టుబడికి వచ్చే అసలు లెక్కలు ఇవే!

ఒకవేళ మీరు ఈ పథకం కింద మీ భార్య పేరు మీద లేదా మీ కుటుంబ సభ్యుల పేరు మీద రూ. 2,00,000 మొత్తాన్ని 2 సంవత్సరాల (24 నెలల) కాలపరిమితితో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారనుకుందాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 సంవత్సరాల కాలానికి లభించే 7% వడ్డీ రేటు లెక్కింపు ప్రకారం.. మీకు కేవలం వడ్డీ రూపంలోనే రూ. 29,776 లాభం వస్తుంది.

## ఫోన్ పే వాడేవారికి బిగ్ అలర్ట్..
## ఆ ఛార్జీలపై కంపెనీ కీలక ప్రకటన



ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్‌లోనూ ఫోన్‌పే యాప్ కచ్చితంగా ఉంటోంది. అయితే గత కొన్ని రోజులుగా ఫోన్‌పే వాలెట్ ఇన్‌యాక్టివిటీ ఛార్జీలకు సంబంధించి వస్తున్న వార్తలు యూజర్లను తీవ్ర గందరగోళానికి గురిచేస్తున్నాయి. "వాలెట్ వాడకపోతే మన బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కట్ చేస్తారా?" అనే భయం చాలామందిలో మొదలైంది. ఈ నేపథ్యంలో యూజర్ల అనుమానాలను పటాపంచలు చేస్తూ ఫోన్‌పే కీలక ప్రకటన విడుదల చేసింది.యూపీఐ పేమెంట్స్ అనగానే అందరికీ టక్కున గుర్తొచ్చే యాప్స్‌లో ఫోన్‌పే ఒకటి. అయితే ఇటీవల ఫోన్‌పే తన వాలెట్ ఇన్‌యాక్టివిటీపై విధిస్తున్న ఛార్జీల గురించి కొంతమంది కస్టమర్లకు నోటిఫికేషన్లు పంపింది. దాంతో "మా ఫోన్‌పే అకౌంట్ నుండి లేదా లింక్ అయి ఉన్న బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కట్ అయిపోతాయా?" అని యూజర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ గందరగోళంపై ఫోన్‌పే స్పందిస్తూ కీలక స్పష్టతనిచ్చింది.

బ్యాంక్ ఖాతాకు, యూపీఐకి సంబంధం లేదు

చాలామంది వినియోగదారులు ఫోన్‌పే అకౌంట్, యూపీఐ అకౌంట్, ఫోన్‌పే వాలెట్.. ఈ మూడింటినీ ఒకటే అనుకుని పొరబడుతుంటారని కంపెనీ తెలిపింది. కానీ ఇవి మూడూ వేర్వేరు సేవలు.ఫోన్‌పే వాలెట్ : ఇది ఒక ప్రిపేయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్. అంటే ఇందులో మనం ముందుగానే డబ్బులు లోడ్ చేసుకుని వాడుకోవాల్సి ఉంటుంది.

యూపీఐ: యూపీఐ అనేది నేరుగా మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బులను డెబిట్ చేస్తుంది.

కంపెనీ క్లారిటీ: ప్రస్తుతం ప్రకటించిన ఇన్‌యాక్టివిటీ ఛార్జీలు కేవలం ఫోన్‌పే వాలెట్‌కు మాత్రమే వర్తిస్తాయి. దీనివల్ల మీ యూపీఐ లావాదేవీలకు గానీ, బ్యాంక్ ఖాతాకు గానీ ఎలాంటి నష్టం లేదు.

మీ బ్యాంక్ అకౌంట్ నుండి రూపాయి కూడా కట్ అవ్వదు..

ఒకవేళ మీ ఫోన్‌పే వాలెట్‌లో బ్యాలెన్స్ సున్నా ఉండి, మీరు దాన్ని చాలా కాలంగా వాడకపోతే.. మీ బ్యాంక్ అకౌంట్ నుండి లేదా యూపీఐ ద్వారా కంపెనీ ఎలాంటి ఛార్జీలను వసూలు చేయదు. ఈ ఛార్జీల విధింపు అనేది కేవలం వాలెట్‌లో ఉన్న అమౌంట్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. మీరు ప్రతిరోజూ యూపీఐ వాడుతున్నా.. వాలెట్ వాడకపోతే మాత్రం వాలెట్ ఇన్‌యాక్టివ్‌గానే పరిగణించబడుతుంది.

ఏదైనా వాలెట్ నుండి ఇన్‌యాక్టివిటీ ఛార్జీలను మినహాయించే ముందు ఫోన్‌పే సదరు కస్టమర్‌కు 15 రోజుల ముందే సమాచారం పంపుతుంది. ఆ లోపు కస్టమర్ అలర్ట్ అయి క్రింది చర్యలు తీసుకోవచ్చు.

# క్రీడలు

## చరిత్ర సృష్టించిన రోహిత్.. ద్రవిడ్, గంగూలీ రికార్డులు బ్రేక్.. కోహ్లీ, సచిన్ సరసన



### కోహ్లీ, సచిన్ సరసన రోహిత్..!

వయసు కేవలం అంకె మాత్రమే అని రోహిత్ శర్మ మరోసారి నిరూపించాడు. కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించడమే కాకుండా, దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ సరికొత్త రికార్డుల రారాజుగా నిలిచాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హిట్ మ్యాన్ మరోసారి భారత క్రికెట్ అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.

: చెన్నై వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఆఖరి వన్డేలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర లిఖించాడు. అద్భుత అర్ధశతకంతో చెలరేగిన హిట్ మ్యాన్.. టీమిండియా దిగ్గజాలు రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీల ఆల్‌టైమ్ రికార్డులను అధిగమించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన మూడో భారతీయ బ్యాటర్‌గా నిలిచి అభిమానులను ఉర్రూతలూగించాడు.

చెన్నై వేదికగా రోహిత్ శర్మ విశ్వరూపం..

చెన్నైలోని ప్రసిద్ధ ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్ సరికొత్త రికార్డులకు వేదికైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్‌ను భారత బౌలర్లు 218 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 219 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. తొలి ఓవర్ నుంచే ఆఫ్ఘన్ బౌలర్లపై విరుచుకుపడుతూ మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పేశారు. ఫీల్డర్లు ఇచ్చిన కొన్ని సులువైన క్యాచ్‌లను ఆఫ్ఘన్ ఆటగాళ్లు వదిలేయడంతో దొరికిన అవకాశాలను రోహిత్ శర్మ పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. మైదానం నలుమూలలా క్లాసిక్ షాట్లతో అలరిస్తూ కేవలం 139 బంతుల్లోనే 170 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

ద్రవిడ్, గంగూలీ రికార్డులు బద్దలు.. సచిన్, కోహ్లీ సరసన హిట్ మ్యాన్..

ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడే క్రమంలో రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో అత్యంత అరుదైన మైలురాయిని అందుకున్నాడు. వన్డేల్లో రోహిత్‌కు ఇది 95వ యాభై ప్లస్ (50+) స్కోరు. దీనితో ఇప్పటివరకు 94 సార్లు ఈ ఘనత సాధించిన రాహుల్ ద్రవిడ్‌ను, 93 సార్లు సాధించిన సౌరవ్ గంగూలీని రోహిత్ అధిగమించాడు. ప్రస్తుతం భారత్ తరపున వన్డేల్లో అత్యధిక 50 ప్లస్ స్కోర్లు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు.

## ఆఫ్ఘాన్‌పై హ్యాట్రిక్ విక్టరీ..
## వన్డే సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా..



చెన్నై వేదికగా జరిగిన మూడో వన్డేలో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుత శతకంతో చెలరేగాడు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ భారత్‌కు 9 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని అందించాడు. ఈ విజయంతో టీమిండియా సొంతగడ్డపై మరో ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టుకు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా యువ సంచలనం యశస్వి జైస్వాల్ మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 86 బంతులు ఎదుర్కొన్న జైస్వాల్ 14 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. వన్డే క్రికెట్‌లో తన మార్కు క్లాస్, మాస్ షాట్లతో ఆఫ్ఘన్ బౌలింగ్ విభాగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ అజేయ శతకంతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.అండగా నిలిచిన కెప్టెన్ రోహిత్ శర్మమరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. జైస్వాల్‌కు అండగా నిలుస్తూనే స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్ శర్మ 69 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 79 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరి మధ్య నమోదైన భారీ భాగస్వామ్యంతో భారత్ విజయం ఎప్పుడో ఖాయమైపోయింది. అయితే సెంచరీ వైపు దూసుకెళ్తున్న రోహిత్.. మహమ్మద్ నబి బౌలింగ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్ సెదిఖుల్లా అటల్ చేతికి చిక్కి అవుటయ్యాడు. దాంతో భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది.

రోహిత్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ ఏమాత్రం ఒత్తిడికి లోనవకుండా వేగంగా ఆడాడు. అయ్యర్ 19 బంతుల్లో 2 సిక్సర్ల సాయంతో 20 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. భారత్ కేవలం 28.4 ఓవర్లలోనే 1 వికెట్ నష్టానికి 224 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఆఫ్ఘన్ బౌలర్లలో మహమ్మద్ నబికి మాత్రమే ఒక వికెట్ దక్కింది. మిగతా బౌలర్లు ఎవరూ కూడా భారత బ్యాటర్లను అడ్డుకోలేకపోయారు.చెన్నైలోని చిదంబరం స్టేడియంలో భారత బ్యాటర్లు ఆడిన ఇన్నింగ్స్ అభిమానులకు కంటినిండా విందును ఇచ్చింది. యశస్వి జైస్వాల్ బాధ్యతాయుతమైన శతకం, రోహిత్ శర్మ అనుభవజ్ఞుడైన ఆటతీరు జట్టుకు తిరుగులేని విజయాన్ని తెచ్చిపెట్టాయి. రాబోయే పర్యటనలకు ముందు యువ ఆటగాళ్లు ఇలాంటి ఫామ్‌ను ప్రదర్శించడం భారత క్రికెట్‌కు ఎంతో సానుకూలాంశం.




భూమి కొలతలు: అంగుళం నుండి హెక్టార్ వరకు పూర్తి వివరాలు

భూమి కొలతలను అర్థం చేసుకోవడం ఆస్తి కొనుగోలుకు చాలా అవసరం. ఈ గైడ్ అంగుళం, అడుగు, గజం, గుంట, సెంట్, ఎకరం, హెక్టార్ వంటి ప్రాథమిక యూనిట్లను.. వాటి మధ్య మార్పిడులను వివరిస్తుంది. ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుసుకోవాల్సిన ఈ సమాచారంతో మీ భూమి వైశాల్యాన్ని సరిగ్గా లెక్కించండి.

భూమి కొలతలు: అంగుళం నుండి హెక్టార్ వరకు పూర్తి వివరాలు

భూమి కొలతలు అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా తెలిసి ఉండాల్సిన ముఖ్యమైన అంశం. ముఖ్యంగా భవిష్యత్తులో భూమి లేదా ఏదైనా స్థిరాస్తిని కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ గైడ్‌లో అంగుళం నుంచి హెక్టార్ వరకు వివిధ భూమి కొలత యూనిట్లు, వాటి మధ్య ఉన్న సంబంధాలు, మార్పిడులను వివరంగా తెలుసుకుందాం.

ప్రాథమిక కొలత యూనిట్లు

1. అంగుళం (ఇంచ్)

కొలతల్లో అతి చిన్న యూనిట్లలో అంగుళం ఒకటి.

1 అంగుళం = 2.54 సెంటీమీటర్లు

2. అడుగు (ఫీట్)

పొడవును కొలవడానికి సాధారణంగా ఉపయోగించే యూనిట్.

1 అడుగు = 12 అంగుళాలు

3. గజం (యార్డ్)

గజం కూడా పొడవును కొలిచే యూనిట్.

1 గజం = 3 అడుగులు

భూమి వైశాల్యాన్ని కొలిచేటప్పుడు చదరపు గజం ఉపయోగిస్తారు.

1 చదరపు గజం = 3 అడుగులు ఐ 3 అడుగులు = 9 చదరపు అడుగులు

ప్రాంతీయంగా ఉపయోగించే భూమి కొలతలు

4. గుంట

గుంట అనేది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తృతంగా ఉపయోగించే భూమి కొలత.

ఒక గుంట వైశాల్యం:

11 గజాల పొడవు ఐ 11 గజాల వెడల్పు 1 గుంట = 121 చదరపు గజాలు 1 గుంట = 1089 చదరపు అడుగులు

5. సెంట్

సెంట్ కూడా భూమి కొలతలో విస్తృతంగా ఉపయోగించే యూనిట్.

1 గుంట = 2.5 సెంట్లు 1 సెంట్ = 435.6 చదరపు అడుగులు 1 సెంట్ = 48.4 చదరపు గజాలు పెద్ద భూమి కొలత యూనిట్లు

6. ఎకరం

భూమి కొలతల్లో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యూనిట్ ఎకరం.

ఒక ఎకరం అంటే:

1 ఎకరం = 40 గుంటలు 1 ఎకరం = 100 సెంట్లు 1 ఎకరం = 4840 చదరపు గజాలు 1 ఎకరం = 43,560 చదరపు అడుగులు

7. హెక్టార్

హెక్టార్ అనేది అంతర్జాతీయంగా ఉపయోగించే భూమి కొలత యూనిట్.

1 హెక్టార్ = 10,000 చదరపు మీటర్లు 1 హెక్టార్ = 2.471 ఎకరాలు

వ్యవసాయ భూములు, పరిశ్రమలు, చేపల చెరువులు వంటి పెద్ద విస్తీర్ణాలను కొలవడానికి హెక్టార్‌ను ఎక్కువగా ఉపయోగిస్తారు.

ముఖ్యమైన మార్పిడులు

1 అడుగు = 12 అంగుళాలు
1 గజం = 3 అడుగులు
1 చదరపు గజం = 9 చదరపు అడుగులు
1 గుంట = 121 చదరపు గజాలు
1 గుంట = 1089 చదరపు అడుగులు
1 గుంట = 2.5 సెంట్లు
1 సెంట్ = 48.4 చదరపు గజాలు
1 సెంట్ = 435.6 చదరపు అడుగులు
1 ఎకరం = 40 గుంటలు
1 ఎకరం = 100 సెంట్లు
1 ఎకరం = 4840 చదరపు గజాలు
1 ఎకరం = 43,560 చదరపు అడుగులు
1 హెక్టార్ = 10,000 చదరపు మీటర్లు
1 హెక్టార్ = 2.471 ఎకరాలు

భూమి కొలతలపై సరైన అవగాహన ఉండటం వల్ల భూమి కొనుగోలు, అమ్మకం, సర్వే, రిజిస్ట్రేషన్ వంటి ఆస్తి సంబంధిత వ్యవహారాల్లో స్పష్టత పెరుగుతుంది. ప్రతి యూనిట్ మధ్య ఉన్న సంబంధాలను తెలుసుకోవడం ద్వారా భూమి వైశాల్యాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సమాచారం భూమి లావాదేవీలలో కచ్చితత్వాన్ని, పారదర్శకతను పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుంది.

# బంగ్లాదేశ్‌లో రాముడి విగ్రహ వివాదం.. 'జై శ్రీరామ్' నినాదాలతో మార్మోగిన ఢాకా..!

బంగ్లాదేశ్‌లో శ్రీరాముడి విగ్రహ నిర్మాణం చుట్టూ నెలకొన్న వివాదం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. రంగపూర్ విభాగంలోని గైబంధా జిల్లా పలాష్‌బారిలో నిర్మాణంలో ఉన్న 81 అడుగుల ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని వ్యతిరేకిస్తూ ఇస్లామిస్ట్ వర్గాలు ఒత్తిడి తెచ్చాయి. అదే సమయంలో శ్రీరాముడి చిత్రపటాన్ని అవమానించారనే ఆరోపణలతో వేలాది మంది హిందువులు ఢాకాలో భారీ నిరసనలు చేపట్టారు.

బంగ్లాదేశ్‌లో శ్రీరాముడి విగ్రహ నిర్మాణం చుట్టూ నెలకొన్న వివాదం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. రంగపూర్ విభాగంలోని గైబంధా జిల్లా పలాష్‌బారిలో నిర్మాణంలో ఉన్న 81 అడుగుల ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని వ్యతిరేకిస్తూ ఇస్లామిస్ట్ వర్గాలు ఒత్తిడి తెచ్చాయి. అదే సమయంలో శ్రీరాముడి చిత్రపటాన్ని అవమానించారనే ఆరోపణలతో వేలాది మంది హిందువులు ఢాకాలో భారీ నిరసనలు చేపట్టారు.

శుక్రవారం (జూన్ 19) హిందూ మహాజోత్ పిలుపు మేరకు హిందూ సంస్థలు, విద్యార్థులు ఢాకాలోని షాబాగ్ కూడలి వద్ద భారీగా గుమిగూడి, నేషనల్ ప్రెస్ క్లబ్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. నిరసనకారులు "జై శ్రీరామ్" నినాదాలు చేస్తూ, శ్రీరాముడి చిత్రాన్ని అవమానించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అరెస్టులు జరగలేదని వారు ఆరోపించారు. జూన్ నెల ప్రారంభంలో గైబంధాలో జరిగిన ఒక ప్రదర్శన సందర్భంగా



కొందరు శ్రీరాముడి చిత్రంపై బూటు పెట్టి అవమానించారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 72 గంటల గడువు కూడా విధించాయి. డిమాండ్లు నెరవేరకపోతే దేశవ్యాప్తంగా మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి.

ఇదిలా ఉండగా, పలాష్‌బారిలో నిర్మిస్తున్న 81 అడుగుల శ్రీరామ విగ్రహం పనులు ప్రస్తుతం నిలిచిపోయాయి. కొన్ని ఇస్లామిస్ట్ గ్రూపుల నుంచి బెదిరింపులు రావడంతో భద్రతా కారణాల రీత్యా నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేశామని ఆలయ కమిటీ తెలిపింది. దాదాపు 80 శాతం పనులు పూర్తయిన ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు 22 కోట్ల బంగ్లాదేశ్ టాకాలుగా అంచనా వేస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులు అతిపెద్ద మత మైనారిటీ వర్గంగా ఉన్నప్పటికీ, ఇటీవల మతపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని మత సామరస్యాన్ని కాపాడాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.